RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

కర్నూలు సంపుటి : 04 సంచిక :145 | శనివారం 05-10-2024 | పేజీలు :06 వెల:రూ. 6.00

## లడ్డూలో కల్తీ జరగలేదు

**పామాయిల్ లేదా వంటనూనె కలిపారు**

**చింతా మోహన్**

విశాఖపట్నం,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ఓవైపు విమర్శలు గుప్పిస్తూనే మరోవైపు ప్రశంసలు కురిపించారు కేంద్ర మాజీమంత్రి చింత మోహన్ కేంద్రమాజీ మంత్రి.. తిరుమల లడ్డూ వివాదంపై విశాఖలో మీడియాతో మాట్లాడారు. తిరుపతి పవిత్రమైన పుణ్యక్షేత్రం అని ఈ అంశాన్ని రాజకీయాల్లోకి తీసుకురావడం మంచిది కాదన్నారు. తిరుపతి లడ్డూలో కల్తీ జరగలేదని.. నెయ్యి స్థానంలో పామాయిల్ కానీ, వంటనూనె కలిపారన్నారు. తిరుపతి లడ్డూ మీద చంద్రబాబు మాట్లాడకూడదన్నారు. చంద్రబాబు సూపర్ 6 అన్నారని.. ఇప్పటికీ ఒకటి లేదని విమర్శించారు.ఏపీ అంటే అమరావతి.. పోలవరం అని చంద్రబాబు అంటున్నా రన్నారు. పోలవరం ప్రాజెక్టు అంతర్జాతీయ ఫ్రాడ్ ప్రాజక్టు అని.. కాళేశ్వరం ప్రాజక్టుపై విచారణ జరిపినట్లు విచారణ జరపాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కును రక్షించేది కేవలం చంద్ర బాబు నాయుడు మాత్రమే అని.. ఈ విషయాన్ని ఉక్కు కార్మిక సంఘాల నేతలు తెలుసుకోవాలన్నారు. విశాఖలో ఉక్కు కార్మికులు దీక్షలుమాని చంద్రబాబు ఇంటి ముందు దీక్షలు చేయా లని హితవుపలికారు.

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, పిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.


**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

# సుప్రీంకోర్టు కీలక నిర్ణయాన్ని స్వాగతించిన చంద్రబాబు



తిరుమల : తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై స్వతంత్ర బృందంతో విచారణకు సుప్రీంకోర్టు తీసుకున్న కీలక నిర్ణయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు స్వాగతించారు. ఇద్దరు సీబీఐ, ఇద్దరు రాష్ట్ర పోలీసు అధికారులు, ఒక ఫుడ్ సేఫ్టీ అధికారితో సిట్ ఏర్పాటు చేయాలని తీసుకున్న నిర్ణయం సరైనదని అన్నారు. 'సత్యమేవ జయతే,' ' ఓం నమో వెంకటేశాయ ' అంటూ ట్వీట్ చేశారు. శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణకు వచ్చిన పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి జస్టిష్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. తిరుమల లడ్డూ వ్యవహారం కోట్లాది భక్తులకు సంబంధించిన అంశమని.. ఇందులో రాజకీయ డ్రామా వద్దని కోర్టు స్పష్టం చేసింది. ఈ సందర్భంగా కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం (సిట్)ను కొనసాగించాలా? లేదా ప్రత్యేక స్వతంత్ర దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేయాలా అన్న అంశంపై కేంద్రం తరఫున అభిప్రాయం చెప్పాలని గత విచారణలో సుప్రీంకోర్టు అడిగిన దానికి ఆయన బదులిచ్చారు.లడ్డూ వ్యవహారంలో ఆరోపణలు నిజమైతే అది ఆమోదయోగ్యం కాదని అన్నారు. ఈ కేసు విచారణకు సిట్ విచారణ ఒక్కటే సరిపోదని, కేంద్రం నుంచి పర్యవేక్షణ ఉండటం మంచిదని అభిప్రాయం వ్యక్తం చేశారు

## సుప్రీం కోర్టు వ్యాఖ్యలను వక్రీకరిస్తున్న జగన్ : మంత్రి పయ్యావుల

అమరావతి : తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను వైసీపీ అధినేత వక్రీకరిస్తున్నారని ఏపీ మంత్రి పయ్యావుల కేశవులుఆరోపించారు. కోర్టు ఆర్డర్ రాకముందే జగన్ ప్రెస్‌మీట్ పెట్టి అబద్ధాలు చెప్పారని విమర్శించారు.



కోర్టు చంద్రబాబు కు మొట్టికాయలు వేసిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ కారణాలకు కోర్టు వేదిక కాదనే ధర్మాసనం చెప్పిందని గుర్తు చేశారు.స్వతంత్ర దర్యాప్తుతో నిజాలు వెలుగులోకి వస్తాయనే మాట కూడా జగన్ చెప్పలేదని అన్నారు. ప్రత్యేక దర్యాప్తు బృందానికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా , నిష్పక్షపాతంగా సహకరిస్తామని వెల్లడించారు. తిరుమలలో నిజాలు బయటకు రావాలనే నిజాయితీగా కోరుకుంటున్నామని అన్నారు. దోషులు ఎవరనేది విచారణలో తేలుతుందని వెల్లడించారు.చంద్రబాబు వేంకటేశ్వరస్వామి విషయంలో నిజాలు తప్ప అబద్దాలు చెప్పరనే నమ్మకంతో ప్రజలు లడ్డూకల్తీ అంశాన్ని తీవ్రంగా పరిగణనలోకి తీసుకున్నారని అన్నారు. లడ్డూ అంశం పార్టీ అంతర్గత విషయంలో మాట్లాడారని, మీడియా సమావేశంలో కాదని చెప్పారు.

## వైసీపీ ప్రభుత్వం కోట్ల రూపాయల అవినీతికి పాల్పడింది


**కాకాణి గోవర్ధన్ రెడ్డి కనుసన్నల్లోనే అవినీతి, అక్రమాలు**

**మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపణ**

అమరావతి,అక్టోబర్4 : గత ప్రభుత్వ హయాంలో సర్వేపల్లిలో ఇసుక, గ్రావెల్ అక్రమాలు భారీగా జరిగాయని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. కోట్ల రూపాయల అవినీతికి అప్పటి వైసీపీ ప్రభుత్వం పాల్పడిందని ఆయన మండిపడ్డారు. సూరాయపాలెంలో రూ. 54 కోట్లు, విరువూరులో రూ. 37 కోట్ల రూపాయల మేర పెనాల్టీని గనుల శాఖ విధించిందని, రైతుల పేరుతో అనుమతులు తెచ్చి లక్షల క్యూబెక్ మీటర్ల గ్రావెల్ ను తవ్వేశారన్నారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. అప్పటి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కనుసన్నల్లోనే అవినీతి, అక్రమాలు జరిగాయని, ప్రధాన దోపిడీదారుడైన కాకాణి గోవర్ధన్ రెడ్డికి మైనింగ్ అధికారులు ఎందుకు నోటీసులు ఇవ్వలేదని ఆయన వ్యాఖ్యానించారు.మైనింగ్ అధికారులు ఎందుకు ఆయనను విచారణ చేయడం లేదని, ఇది మంచి పద్ధతి కాదు.. కరోనా టైంలో హౌస్ లో కూర్చుని సర్వేపల్లిని దోచుకున్న వ్యక్తి కాకాణి గోవర్ధన్ రెడ్డి అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం వెలుగులోకి వచ్చిన రూ.106 కోట్ల అవినీతి 10శాతం మాత్రమే అని, ఇంకా 90 శాతం బయటపడాలని ఆయన అన్నారు. అంతేకాకుండా.. ఐదేళ్ల పాటూ అక్రమంగా ఇసుక, గ్రావెల్, సిలికా, తెల్లరాయి తవ్వకాలు జరిగాయని, ఈ అక్రమాలపై విచారణ చేయాలన్నారు. ఈ భారీ దోపిడీలో జగన్ ప్యాలస్ .. సజ్జలకు వాటాలు పంపారని, అక్రమంగా ప్రజల సొత్తు దోచేసిన కాకాణిని కటకటాల వెనక్కి పంపిస్తామననారు



# ఏపీ మహిళలకు దసరా కానుక




అమరావతి,అక్టోబర్4 : టీడీపీ కూటమి ప్రభుత్వం ఏపీ ప్రజలకు దసరా కానుకను ఇస్తుందా అంటే భారీగానే అని ప్రచారం సాగుతోంది. ఈ నెల 10న ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు అని అంటున్నారు. అందులో ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో కొన్నింటిని అయినా దసరా నుంచి అమలు చేయడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తారు అని అంటున్నారు. మహిళలకు దసరా కానుకగా ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే వరాన్ని బాబు ఇవ్వబోతున్నారు అని పెద్ద ఎత్తున ప్రచారం అయితే సాగుతోంది. మహిళలకు

**ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణాని ప్రభుత్వం అడుగులు**

**మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటించే అవకాశం**

**ఈ నెల 10న చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం!**

ఉచిత బస్సు సదుపాయం విషయం మీద మంత్రి వర్గం సీరియస్ గనే చర్చిస్తుంది అని అంటున్నారు. ఇప్పటికే ఆర్టీసీ అధికారుల బృందం కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాలలో పర్యటించి వచ్చి మరీ ఒక నివేదికను ప్రభుత్వానికి అందించారు అని అంటున్నారు. ఆ నివేదిక మీద మంత్రి వర్గం కీలకమైన నిర్ణయం తీసుకుంటుంది అని అంటున్నారు. జిల్లా పరిధిలోనే మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుంది అని అంటున్నారు. అంటే సొంత జిల్లాలో మహిళలు ఎక్కడ నుంచి ఎక్కడికి అయినా వెళ్లవచ్చు. మరి దీనికి సంబంధించి విధి విధానాలను కూడా ఖరారు చేశారు అని అంటున్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఈ చాన్స్ అని అంటున్నారు. పేదరికమే కొలమానంగా ఈ ఉచిత బస్సు సదుపాయాన్ని కల్పించాలా లేక అందరికీ అవకాశం ఇవ్వాలా అన్న చర్చ కూడా ఉంది. అదే సమయంలో కొన్ని బస్సులను మాత్రమే ఫ్రీ సర్వీస్ కోసం రిజర్వ్ చేసి పెడితే మిగిలిన బస్సులలో ఆదాయం వస్తుంది అలాగే ప్రయాణీకులు అందరూ వాటిలో ప్రయాణించేందుకు వీలు ఉంటుందని కూడా ఆలోచిస్తున్నారుట. అదే విధంగా ఈ నెలాఖరున వచ్చే దీపావళి నుంచి ఉచితంగా మహిళలకు మూడు వంట గ్యాస్ సిలిండర్లను కూడా ఇచ్చే పథకానికి ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. ఇక మహిళలు పద్దెనిమిదేళ్ళు నిండితే చాలు నెలకు 1500 రూపాయలు ఇస్తామన్న దాని మీద కూడా మంత్రి మండలి చర్చిస్తుందని అయితే అది మాత్రం ఇపుడే కాదని విధి విధానాలు పూర్తిగా రూపొందించిన మీదటనే నిర్ణయం తీసుకుంటారు అని అంటున్నారు. అదే విధంగా రైతులకు ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇచ్చే పథకాన్ని కూడా పీఎం కిసాన్ పథకంతో జత చేయడం ద్వారా ఆరు వేల రూపాయల భారాన్ని తగ్గించుకుంటూ మిగిలిన మొత్తానికి విడతల వారీగా అందచేయడానికి చూస్తున్నారని చెబుతున్నారు. ఈ పథకాన్ని సంక్రాంతికి అమలు చేసే విషయం కూడా మంత్రి మండలి సమావేశంలో చర్చిస్తారు అని అంటున్నారు. ఇక తల్లికి వందనం పథకం అయితే వచ్చే ఏడాది నుంచి అమలు చేయాలని అనుకుంటున్నారు. ఏది ఎమైనా టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అయ్యేలోపుగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అన్నీ అమలు చేయాలని పట్టుదలగా ఉన్నారని అంటున్నారు. వైసీపీ నుంచి ఏ ఒక్క విమర్శ రాకుండా ఈ పథకాలను అమలు చేసి తమ సత్తా నిరూపించుకోవాలని టీడీపీ కూటమి చూస్తోంది అని అంటున్నారు. మొత్తానికి ఫ్రీ బస్సు పథకం కనుక దసరాకు అమలు అయితే మహిళలకు పెద్ద బహుమతే బాబు ఇస్తున్నట్లుగా భావించాలి అని అంటున్నారు.

# సనాతన ధర్మం అంటే ఏంటో పవన్ కళ్యాణ్‌కు తెలుసా.. వైఎస్ జగన్ సీరియస్



సనాతన ధర్మం అంటే ఏంటో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు తెలుసా అని మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రశ్నించారు. శ్రీవారి విశిష్ఠతను దెబ్బతీయడంలో పవన్ కల్యాణ్ కూడా భాగమయ్యాడని విమర్శించారు. దేవుడి విషయంలో తప్పును గుడ్డిగా సమర్థించడమే సనాతనమా అని ప్రశ్నించారు. తిరుమల లడ్డూలో కల్తీ అంశంపై సుప్రీంకోర్టు ప్రత్యేక సిట్ బృందాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు తీర్పును వక్రీకరిస్తూ తమపై చేస్తున్న తప్పుడు ప్రచారంపై మండిపడ్డారు.తిరుమల అంటే భయం భక్తి లేదని నిరూపించుకుంటూ చంద్రబాబు పదే పదే అబద్దాలు చెప్పారని వైఎస్ జగన్ అన్నారు. మత విశ్వాసాలను చంద్రబాబు ఎలా రెచ్చగొడుతున్నారో సుప్రీంకోర్టు అర్థం చేసుకుందని తెలిపారు. దేవుడ్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని చెప్పిందని పేర్కొన్నారు. ఆధారాలు లేకుండా ఎలా మాట్లాడతారని చంద్రబాబును సుప్రీంకోర్టు ప్రశ్నించిందని తెలిపారు.సీఎం ప్రకటనకు వ్యతిరేకంగా ఈవో ప్రకటన ఉందని అడిగిందని చెప్పారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలకు ఆధారాలు లేవని చెప్పిందన్నారు. ఆ ప్రకటన చేయడానికి సీఎం వద్ద ఉన్న ఆధారాలు ఏంటని నిలదీసిందని తెలిపారు. నెయ్యి కల్తీ అంశంపై సెకండ్ ఒపీనియర్ కోసం వేరే ల్యాబ్‌కు ఎందుకు పంపించలేదని ప్రశ్నించిందన్నారు. చంద్రబాబు వ్యాఖ్యలతో సిట్ దర్యాప్తు ప్రభావితం కాదా అని నిలదీసిందని చెప్పారు. సుప్రీంకోర్టు తీవ్రంగా ఆక్షేపించినా చంద్రబాబుకు పట్టడం లేదని విమర్శించారు. చంద్రబాబు భక్తులకు క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. తప్పు చేశానని తిరుమలలో వేడుకోవాలని అన్నారు. సుప్రీంకోర్టు ఎవరిని తిట్టింది? బుక్కయింది ఎవరు అని ప్రశ్నించారు. దేవుడిని సైతం రాజకీయాల్లో వాడుకునే బుద్ధి చంద్రబాబుది అని విమర్శించారు. చంద్రబాబు లాంటి నేతలు ఉండటం మన ఖర్మ అని వ్యాఖ్యానించారు.అసలు పవన్ కల్యాన్‌కు సనాతన ధర్మం అంటే ఏంటో తెలుసా అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు చేస్తున్న తప్పును మోస్తున్న వ్యక్తి సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. తప్పు జరిగిందని కళ్లకు కనిపిస్తున్నా కూడా దాన్ని అడ్డుకోలేని వ్యక్తి ధర్మం గురించి మాట్లాడటమా అని మండిపడ్డారు. తప్పును అడ్డుకోకుండా సనాతన ధర్మం అనడం ధర్మమేనా అని ప్రశ్నించారు. వేంకటేశ్వర స్వామి జోలికి వెళ్తే వ్యవహారం మామూలుగా ఉండదని హెచ్చరించారు. వారికి జరగబోయే నష్టం కూడా మామూలుగా ఉండదని అన్నారు. దేవుడి కోపం చంద్రబాబుకే పరిమితం కావాలని కోరుకుంటున్నా అని తెలిపారు.తప్పు జరగనప్పుడు సిట్ అవసరం లేదు.. బిట్ అవసరం లేదని వైఎస్ జగన్ అన్నారు. అసలు ఏం జరగని దానికి విచారణ ఎందుకు అని ప్రశ్నించారు. జరగని దాన్ని జరిగిందని పదేపదే ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమీ జరగనప్పుడు ఏ అధికారి వచ్చి ఏం చేస్తారని వ్యాఖ్యానించారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోలేకపోతే చంద్రబాబు రాజీనామా చేయాలి : వైఎస్ షర్మిల




అమరావతి : ఎన్డీయే కూటమిలో ప్రధాన భాగస్వామ్యమైన టీడీపీ విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. శుక్రవారం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు.ప్రతిపక్ష నాయకుడి హోదాలో చంద్రబాబు విశాఖ స్టీల్ పరిరక్షణ కోసం కేంద్రానికి లేఖ రాశారని, ఆ లేఖలో స్వయంగా ఆయన సంతకం కూడా చేశారని గుర్తు చేశారు. ప్లాంట్ ను రక్షించుకునేందుకు రాజీనామాలకు సైతం సిద్ధమని పేర్కొన్నారని వెల్లడించారు. ప్రస్తుతం మీరే అధికారంలో ఉన్నారు.ఇచ్చిన మాట మీద స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకుంటారా..? లేక రాజీనామా చేస్తారా..? చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ఆంధ్రా రాష్ట్రానికి తలమానికమని, ప్లాంట్ కు హాని జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోమని హెచ్చరించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎంతటి పోరాటానికైనా కాంగ్రెస్ పార్టీ సిద్ధమని ప్రకటించారు.

## తిరుపతి లడ్డు వివాదంపై సుప్రీం కోర్టు తాజా దర్యాప్తు



న్యూఢిల్లీ: తిరుపతి లడ్డు వివాదంపై తాజా దర్యాప్తుకు సుప్రీంకోర్టు శుక్రవారం ఉత్తర్యవులు జారీ చేసింది. అంతేకాక ఐదుగురు సభ్యులతో కొత్త ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ఏర్పాటు చేసింది. 'సిట్'లో సిబిఐ, ఆంధ్ర పోలీస్, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఈఫూంఎ) అధికారులు ఉంటారు.సిట్ విచారణను సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షిస్తారని కూడా సుప్రీంకోర్టు పేర్కొంది. న్యాయస్థానాన్ని "రాజకీయ యుద్ధభూమి"గా ఉపయోగిం చుకోడానికి అనుమతించబోమని న్యాయమూర్తులు బిఆర్.గవాయ్ , కెవి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ అంశంపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్‌ల బ్యాచ్‌పై ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.ప్రయోగశాల పరీక్ష నివేదిక "అస్సలు స్పష్టంగా లేదు" అని సుప్రీం కోర్టు పేర్కొంది, "తిరస్కరించబడిన నెయ్యి" పరీక్షకు లోబడిందని ప్రాథమికంగా సూచించింది. రాష్ట్రం కథనం ప్రకారం సెప్టెంబర్ 25 న ఎఫ్‌ఐఆర్ నమోదు చేయబడింది, ఈ విషయంపై దర్యాప్తు చేయడానికి సెప్టెంబర్ 26న ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయడం జరిగింది.

## టీటీడీ లడ్డూ విషయంలో కల్తీ జరగలేదు..

**న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నాం**

**వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి**

అమరావతి,అక్టోబర్4: టీటీడీ లడ్డూ విషయంలో గత ప్రభుత్వంలో అవకతవకలు జరిగాయని మాట్లాడారని.. సీబీఐ విచారణతో న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. లడ్డూ వివాదంపై ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. లడ్డూ విషయంలో పొలిటికల్ కామెంట్ చేయొద్దని సుప్రీం కోర్టు చెప్పిందన్నారు.

# సంపాదకీయం

శనివారం 05-10-2024

## సురేఖ వ్యాఖ్యలు కాంగ్రెస్ ని ఇరకాటంలో పడేశాయా?

ప్రస్తుతం దేశవ్యాప్తంగా నాగార్జున కుటుంబం, సమంతలపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. నెటిజన్ల నుంచి ప్రముఖ నటీనటులంతా కొండా సురేఖ పై ఫైర్ అవుతున్నారు. ఇక ఇండస్ట్రీ వర్గాలు అయితే అనవసరంగా రాజకీయాల్లోకి ఎందుకు సినీ నటులను లాగుతున్నారు అంటూ భగ్గుమంటున్నాయి. రాజకీయ లబ్ధి కోసం ఎలాంటి సంబంధం లేని సినిమా వాళ్ల గురించి ప్రస్తావించి, వాళ్ళ పరువు ప్రతిష్టలను దిగజార్చడం కరెక్ట్ కాదనీ, తమ జోలికి వస్తే ఊరుకునేది లేదంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తున్నారు. అక్కినేని ఫ్యామిలీ పై ఆమె చేసిన అసభ్యకర వ్యాఖ్యలను ఖండిస్తూ సినీ సెలబ్రిటీలందరూ ట్వీట్స్ చేస్తుండగా, నాగార్జున మంత్రి సురేఖపై పరువు నష్టం దావా వేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ కేసులో నాగార్జునకు చుక్కెదురయింది. నాగార్జున వేసిన పిటిషన్ వాయిదా పడినట్టుగా తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి రాజకీయాలు చర్చకు దారితీశాయి. ఎప్పుడూ లేని విధంగా ఈసారి రాజకీయ పార్టీలు, సినీ ఇండస్ట్రీ మధ్య యుద్ధం కొనసాగుతోంది. దీనంతటికి నిన్న మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలే. ఆమె చేసిన సంచలన వ్యాఖ్యలతో ఇప్పుడు సినీ ఇండస్ట్రీ నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేక వినిపిస్తోంది. నాగచైతన్య-సమంత విడాకుల గురించి తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. కేటీఆర్‌ను విమర్శించే క్రమంలో సురేఖ హీరోయిన్ సమంతపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నాగచైతన్య-సమంత విడిపోవడానికి కేటీఆరే కారణమంటూ మాట్లాడారు. హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి వారికి డ్రగ్స్ అలవాటు చేసి వాడుకుంటున్నారని కేటీఆర్‌పై విమర్శలు చేశారు. అయితే.. ఇదే క్రమంలో సమంతపై చేసిన వ్యాఖ్యలు సినీ ఇండస్ట్రీని మొత్తం ఆలోచనలో పడేశాయి. నాగచైతన్య-సమంత విడాకుల గురించి తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. కేటీఆర్‌ను విమర్శించే క్రమంలో సురేఖ హీరోయిన్ సమంతపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నాగచైతన్య-సమంత విడిపోవడానికి కేటీఆరే కారణమంటూ మాట్లాడారు. హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి వారికి డ్రగ్స్ అలవాటు చేసి వాడుకుంటున్నారని కేటీఆర్‌పై విమర్శలు చేశారు. అయితే.. ఇదే క్రమంలో సమంతపై చేసిన వ్యాఖ్యలు సినీ ఇండస్ట్రీని మొత్తం ఆలోచనలో పడేశాయి. దాంతో ముందుగా మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై సినీనటుడు నాగార్జున స్పందించారు. మీ పార్టీల వ్యక్తిగత అంశాల్లోకి, రాజకీయాల్లోకి తమను లాగొద్దని కోరారు. అలాగే.. తనపై చేసిన విమర్శలకు సమంత కూడా రియాక్ట్ అయ్యారు. తన విడాకుల అంశంలో ఎలాంటి రాజకీయ కోణం లేదని చెప్పారు. వ్యక్తిగత కారణాల వల్లనే తాను విడాకులు తీసుకోవాల్సి వచ్చిందని, ఇద్దరం ఒప్పుకునే తాము విడాకులు పొందామని అన్నారు. అనంతరం నాగ చైతన్య కూడా సురేఖ వ్యాఖ్యలపై స్పందించారు. అయితే.. ఆయన సొంతంగా మెస్సేజ్ ఏం చేయనప్పటికీ.. నాగార్జున చేసిన మెస్సేజ్‌నే రీ ట్వీట్ చేశారు. ఇక.. నాగార్జున అమల కూడా చాలా సీరియస్ అయ్యారు. మంత్రిని మనిషివా.. పశువువా అనే కోణంలో సంభోదించారు. ఇలా.. ఒక్కొక్కరిగా నిన్నటి నుంచి కొండా సురేఖ వ్యాఖ్యలపై సినీ ఇండస్ట్రీ నుంచి హీరోలు, నిర్మాతలు, ఇతర పెద్దలు స్పందిస్తూనే ఉన్నారు. చిరంజీవి, నాని కూడా సురేఖ వ్యాఖ్యలను తప్పుపట్టారు. ఇప్పుడు సురేఖ మాట్లాడిన తీరును విమర్శిస్తూ సినీ ఇండస్ట్రీ మొత్తం ఏకమైంది. 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు సైతం తనదైన స్టైల్‌లో స్పందించి వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు వినోదాన్ని పంచేందుకు కష్టపడుతున్న తమను రాజకీయాల్లోకి లాగి ఇబ్బందులు పెట్టొద్దని అన్నారు. ఇక.. ఇప్పటికే హైడ్రా రగడతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇమేజీ కాస్త డ్యామేజీ అయింది. హైడ్రా వల్ల పేదలకు ఎవరికీ నష్టం లేదని ప్రభుత్వం చెప్పినప్పటికీ చాలా వరకు విమర్శలు ఆగలేదు. ముఖ్యంగా మూసీ నిర్వాసితుల నుంచి ఆ నిరసన మరింత ఎక్కువగా కనిపించింది. చివరకు పార్టీలను ఆశ్రయించి.. వారి మద్దతు కోరాల్సిన పరిస్థితి వచ్చింది. దాంతో గత మూడు రోజులుగా రాష్ట్రంలో హైడ్రా చుట్టే రాజకీయాలు తిరుగుతున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ నేతలు పోటాపోటీగా మూసీ నిర్వాసితులను కలుస్తూ ప్రభుత్వం దుమ్మెత్తిపోస్తున్నారు. నిన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సైతం బస్తీల్లో పర్యటించి వారికి భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ తరపున మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. వారికి అండగా ఉంటామని చెప్పారు. హైడ్రా వివాదం ఇలా కొనసాగుతుండగానే కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీని మరింత ఇరకాటంలో పడేశాయి. ఆమె చేసిన వ్యాఖ్యలను ఇప్పటికే రాజకీయ పార్టీలు, సినీ ఇండస్ట్రీ పెద్దలు ఖండించగా.. తాజాగా ఆమెను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్న డిమాండ్ వినిపిస్తోంది. మరి ఈ క్రమంలో ప్రభుత్వం, పార్టీ పెద్దలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి. అయితే సమంతా-చై ఎందుకు విడాకులు తీసుకున్నారో నీకు చెప్పాలా ? అంటూ అక్కినేని ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. మరి ఈ వివాదం ఎక్కడికి దారి తీస్తుందో చూడాలి.

## కొలికపూడికి షాక్ తప్పదా...



విజయవాడ, అక్టోబరు 4,ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహార శైలి టిడిపికి తలనొప్పిగా మారుతోంది.అమరావతి ఉద్యమ నేపథ్యమున్న ఆయనకు పిలిచి మరి చంద్రబాబు టిక్కెట్ ఇచ్చారు.విజయవాడ ఎంపీగా పోటీ చేసిన కేశినేని చిన్నిసిఫారసు మేరకు కొలికపూడికి అవకాశం కల్పించారు. ఆయనకు టిడిపి అనుకూల మీడియాకు చెందిన ఓ అధిపతి ఆశీస్సులు ఉన్నట్లు కూడా అప్పట్లో ప్రచారం సాగింది. అయితే ఆయన దూకుడు ఎన్నికల నుంచే ఇబ్బందికర పరిస్థితులను తెచ్చిపెడుతోంది. కూటమి ప్రభంజనంలో తిరువూరు నుంచి గెలిచారు కొలికపూడి. కానీ గెలిచిన తర్వాత ఆయన తీరు మారింది. రోజుకో వివాదంలో చిక్కుకుంటున్నారు. పార్టీకి తలవంపులు తెస్తున్నారు. దీంతో కొలికపూడి విషయంలో ఏదో ఒకటి తేల్చుకోవాలన్న పరిస్థితికి టిడిపి హై కమాండ్ వచ్చినట్లు తెలుస్తోంది. ఆయనకు షాక్ ఇవ్వనున్నట్లు సమాచారం. ఓ సర్పంచ్ పై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారు. అందుకు మనస్థాపానికి గురైన ఆయన భార్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. డ్వాక్రా మహిళల విషయంలో సైతం అదే దూకుడు ప్రదర్శించారు. వారిని గంటల తరబడి పోలీస్ స్టేషన్లో ఉంచేలా ఆదేశాలు ఇచ్చారు. అటు తరువాత మహిళల నుంచి లైంగిక వేధింపులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు తాజాగా రైతులను టార్గెట్ చేస్తూ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ప్రత్యర్థులకు టార్గెట్ అవుతున్నాయి. ఆయన తీరుతో టిడిపి ప్రతిష్ట మొదలైంది. దీనికి తోడు దీక్షలు, ర్యాలీల పేరుతో కొలికపూడి హంగామా చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. హై కమాండ్ కు ఫిర్యాదులు వెళుతున్నాయి. ఈ నేపథ్యంలో అధిష్టానం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఇటీవల తిరువూరు టిడిపి శ్రేణులు విజయవాడలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి.పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి వినతి పత్రం అందించాయి. మంత్రి అచ్చెనాయుడును కలిసి సమస్యలను విన్నవించాయి. దీంతో వారు చంద్రబాబుకు నివేదిక ఇచ్చారు. చంద్రబాబు ఎమ్మెల్యే కొలికపూడిని పిలిచి మాట్లాడారు. కీలక సూచనలు చేశారు. ఇటువంటివి మరోసారి పునరావృతం అయితే కఠిన చర్యలకు దిగుతామని హెచ్చరించారు. అయినా సరే ఆయనలో మార్పు రావడం లేదు. రోజురోజుకు పరిస్థితి శృతిమిస్తుండడంతో టిడిపి హై కమాండ్ ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఎదురయింది.తాజా వివాదాల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ తిరువూరు ఇన్చార్జిగా సీనియర్ నేత శావల దేవదత్ ను నియమిస్తారని ప్రచారం ప్రారంభమైంది. రేపటి నుంచి నియోజకవర్గ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటానని ఆయన ప్రత్యేక ప్రకటన జారీ చేశారు. ఈరోజు మీడియా సమావేశాన్ని సైతం ఏర్పాటు చేస్తున్నారు. దీంతో దేవదత్ కు హై కమాండ్ సమాచారం ఇచ్చి ఉంటుందన్న ప్రచారం సాగుతోంది. ప్రోటోకాల్ పదవి ఇచ్చి నియోజకవర్గం బాధ్యతలు చూడాలని చంద్రబాబు సూచించినట్లు సమాచారం. ఇప్పటికే అధికార వర్గాలకు సైతం ప్రభుత్వం నుంచి ఒక సమాచారం వచ్చిందని.. ఇకనుంచి దేవదత్ ఆదేశాలను పాటించాలన్నదే ఆ సమాచార సారాంశం. అదే జరిగితే ఎమ్మెల్యే కొలికపూడిడమ్మీగా మారడం ఖాయమన్న ప్రచారం నడుస్తోంది.ఒక ఎమ్మెల్యేగా ఉండగా ఇంచార్జ్ రావడం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారి.అయితే ఉద్యమ నేపథ్యం ఉన్న కొలికపూడి ఈ చర్యలకు ఊరుకుంటారా అన్న ప్రశ్న కూడా వినిపిస్తోంది. ఒకవేళ ఆయన తోక జాడిస్తే పార్టీ నుంచి సస్పెండ్ చేయడం ఖాయమన్న టాక్ నడుస్తోంది.

## సంక్రాంతి మరో పథకం

విజయవాడ, అక్టోబరు 4, : ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువు దీరి నాలుగు నెలలు అవుతోంది.ఒక్కో పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ల మొత్తాన్ని పెంచి అందించింది.గత నాలుగు నెలలుగా విజయవంతంగా అందించగలిగింది.అన్న క్యాంటీన్లను ప్రారంభించింది. దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి శ్రీకారం చుట్టనుంది. డీఎస్సీ నోటిఫికేషన్ ప్రక్రియ పై కసరత్తు జరుగుతుంది. అందుకు సంబంధించి ఫైల్ పై ఎప్పటికీ సీఎం చంద్రబాబు సంతకం చేశారు. మరోవైపు సంక్రాంతికి మరో కొత్త పథకానికి శ్రీకారం చుడుతున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. పి4 పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. డ్వాక్రా సంఘాలు తరహాలో స్వచ్ఛ సేవకుల కోసం ప్రత్యేక గ్రూపుల ను ఏర్పాటు చేసి వారి కుటుంబాలను ఆదుకునేందుకు చర్యలు చేపట్టనున్నారు. అలాగే డ్వాక్రా సంఘాలకు త్వరలో మైక్రోస్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ హోదా కల్పించడానికి కూడా సిద్ధపడుతున్నారు. ఇప్పటికే డ్వాక్రా సంఘాలకు 10 లక్షల రూపాయల రుణాలు ఇస్తున్నారు. వ్యక్తిగత రుణాల పరిమితిని రెండు లక్షల నుంచి ఐదు లక్షలకు పెంచారు. ఇప్పుడు డ్వాక్రా సంఘాల మాదిరిగానే స్వచ్ఛ సేవకుల కోసం ప్రభుత్వం ఆలోచన చేస్తుండడం విశేషం. వాస్తవానికి డ్వాక్రా సంఘాల ఏర్పాటు ఆలోచన చంద్రబాబుదే. 1999లో అధికారంలోకి వచ్చారు చంద్రబాబు. దీంతో మహిళల కోసం స్వయం ఉపాధి పథకాలు పెంచాలని భావించారు. అందులో భాగంగా పురుడు పోసుకున్నది డ్వాక్రా వ్యవస్థ.దేశంలోనే ఆదర్శంగా నిలిచింది వ్యవస్థ. ఏపీ ని చూసి చాలా రాష్ట్రాలు డ్వాక్రా వ్యవస్థను ప్రవేశపెట్టాయి. ఇప్పుడు తాజాగా చంద్రబాబు సర్కార్ స్వచ్ఛ సేవకుల వ్యవస్థను ప్రవేశ పెట్టేందుకు ముందుకు రావడం విశేషం.చంద్రబాబుకి నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం. 1995లో తొలిసారిగా సీఎం అయ్యారు చంద్రబాబు.అప్పటినుంచి మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారు. మహిళల అభిమానాన్ని చురగొన్నారు. 1999 ఎన్నికల్లో మహిళలు అండగా నిలవడం వల్లే చంద్రబాబు అధికారంలోకి రాగలిగారన్నది విశ్లేషకులు అభిప్రాయం.అయితే 2004,2009 ఎన్నికల్లో మహిళలు ఆదరించకపోవడం వల్లే చంద్రబాబు ఓడిపోయారు. అందుకే చంద్రబాబు మహిళలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టడంతో 2014లో తిరిగి అధికారంలోకి వచ్చారు.ఈ ఎన్నికల్లో సైతం మహిళల కోసం అనేక పథకాలు ప్రకటించారు చంద్రబాబు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు అగ్రతాంబూలం ఇచ్చారు.తల్లికి వందనం, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలు అందులో భాగమే. అయితే తాను మహిళా పక్షపాతి అని చాలా సందర్భాల్లో చంద్రబాబు చెప్పుకొచ్చారు. దీనిని ఇప్పుడు నిజం చేసే పనిలో పడ్డారు. అందుకే డ్వాక్రాసంఘాల కుటుంబాల కోసం స్వచ్ఛ సేవకుల వ్యవస్థను అందుబాటులోకి తేవాలని నిర్ణయించారు. సంక్రాంతి నుంచి ఈ వ్యవస్థ అందుబాటులోకి రానుండడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఫైట్ షురూ చేసిన జగన్....



విజయవాడ, అక్టోబరు 4, వైసీపీ అధినేత దూకుడు పెంచారు. కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. వైసీపీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత అంతర్గత సమావేశాలకు జగన్ పరిమితం అయ్యారు. కానీ ఇప్పుడు యాక్టివ్ అయ్యారు. పార్టీ అనుబంధ సంఘాలతో ఇంట్రాక్టివ్ అవుతున్నారు. వారితో మమేకం అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. వారిలో ధైర్యం నూరిపోసి కూటమి ప్రభుత్వంపై పోరాడేలా సంసిద్ధులుగా చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో వైసిపి ఘోరంగా ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. పార్టీ శ్రేణులు తీవ్ర నిరాశలో కూరుకుపోయాయి. పార్టీకి భవిష్యత్తు లేదని భావించిన నేతలంతా గుడ్ బై చెబుతున్నారు. మరికొందరు పార్టీ నుంచి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారు. సీనియర్లు సైతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. పార్టీ కార్యక్రమాలకు సైతం హాజరు కావడం లేదు. పరిస్థితి చూసి నిర్ణయం తీసుకుందామని చాలామంది భావిస్తున్నారు. కూటమి పార్టీల నుంచి ఆహ్వానం లేకపోయినా.. చాలామంది వైసీపీ నుంచి బయటకు వెళ్ళిపోతున్నారు. రాజకీయంగా స్తబ్దుగా ఉన్నారు. ఇటువంటి తరుణంలో జగన్ అలర్ట్ అయ్యారు. పార్టీ శ్రేణులతో మమేకమయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలలు అవుతోంది.ఇప్పుడిప్పుడే వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని సీఎం చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెబుతున్నారు. జగన్ అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ఆరోపిస్తున్నారు. అయితే దీనిని తిప్పి కొడుతున్నారు జగన్. జగన్ అనేవాడు సీఎం సీట్ లో ఉంటే సంక్షేమ పథకాలు కొనసాగే వని.. ప్రజలకు మంచి జరిగేదని గుర్తు చేశారు. అమ్మ ఒడి ఆగింది.. ఫీజు రీయింబర్స్మెంట్ ఆగింది.. రైతు భరోసా ఆగింది? ఆరోగ్య శ్రీ ఆగింది.. ఇలా అన్ని పథకాలు మూలకు చేరాయని చెబుతు న్నారు జగన్. అబద్ధాలు, మోసాలతో కాలం కరిగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తన హయాంలో అమలైన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తున్నారు.నాలుగు నెలల కూటమి పాలన దారుణంగా ఫెయిల్ అయిందని చెప్పుకొస్తున్నారు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఉన్నవారే తనవారని.. వెళ్లిపోయిన వారు తన వారు కాదని గుర్తు చేస్తున్నారు జగన్. 2029 నాటికి వైసిపికి పూర్వ వైభవం ఖాయమని తేల్చి చెబుతున్నారు. కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తించుకుంటానని చెబుతున్నారు. కూటమి ప్రభుత్వంపై గట్టిగా పోరాడాలని పిలుపునిస్తున్నారు. పోరాడితే కేసులు తప్ప మరేం చేయలేరని కూడా తేల్చి చెబుతున్నారు. మీ వెంట నేనుంటానని భరోసా ఇస్తున్నారు. అనుబంధ విభాగాల ప్రతినిధులు, పార్టీ జిల్లా అధ్యక్షు లకు కీలక ఆదేశాలు ఇచ్చారు జగన్. ఒకవైపు ప్రభుత్వ వైఫల్యాలు చెబుతూనే.. భవిష్యత్తులో అండగా నిలుస్తానని వారిలో ఒక రకమైన ధైర్యం నూరిపోస్తున్నారు.ప్రస్తుతం వైసీపీ క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ఒకవైపు కేసులు, మరోవైపు పార్టీని వీడుతున్న నేతలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు.ఈ క్రమంలో పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన నెలకొంది. అయితే ఇదే నిర్ణయం కొనసాగితే ఇబ్బందికర పరిస్థితులు తప్పవని జగన్ భావించారు. తొలి మూడు నెలలు అంతర్గత సమావేశాలకు పరిమితమైన జగన్..ఇప్పుడు పార్టీ శ్రేణులతో వరుసగా సమీక్షలు జరుపుతున్నారు. జిల్లాలో పార్టీ స్థితిగతులను తెలుసుకుంటున్నారు. సంక్రాంతి తరువాత ప్రజల్లోకి వస్తానని చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం తప్పకుండా వైఫల్యం చెందుతుందని.. అందుకే పార్టీ శ్రేణులు పోరాటానికి సిద్ధంగా ఉండాలని.. భవిష్యత్తు మనదేనంటూ తేల్చి చెబుతున్నారు. మొత్తానికి అయితే వైసీపీ అధినేత కూటమి ప్రభుత్వంపై యుద్ధమే ప్రకటించారు. తన సైన్యాన్నిసర్వసిద్ధం చేస్తున్నారు. అయితే వైసీపీ శ్రేణులు ఎంతవరకు పోరాడుతాయో చూడాలి.

## విధుల్లోకి స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు

విశాఖపట్టణం, అక్టోబరు 4, విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు విజయం సాధించారు. యాజమాన్యం కార్మికుల ఒత్తడికి దిగొచ్చింది. కాంట్రాక్టు కార్మికులను తిరిగి కొనసాగించేందుకు అంగీకరించింది. ఈ మేరకు లేబర్ కమిషనర్ సమక్షంలో ఒప్పందం జరిగింది. సెప్టెంబర్ లో4,200 మంది కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించిన యాజమాన్యం ఇప్పుడు తిరిగి వారిని విధుల్లోకి తీసుకుంది. కార్మికుల విజయం ఐక్యంగా పోరాడిన విశాఖ ఉక్కు కార్మికులు కీలక విజయం సాధించారు. ప్రైవేటీకరణలో భాగంగా కాంట్రాక్టు కార్మికులను భారీగా తగ్గించడానికి యాజమాన్యం చేసిన కుట్రను అడ్డుకున్నారు. కార్మికుల ఆందోళన మరింత తీవ్రమయ్యే సంకేతాలు కనిపించడంతో యాజమాన్యం దిగివచ్చింది. కార్మిక సంఘాలతో చర్చలకు సిద్ధపడింది. అందరినీ విధుల్లో కొనసాగిస్తామని లేబర్ కమిషనర్ సమక్షంలో రాతపూర్వకంగా ఒప్పుకుంది. దీంతో కార్మికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.ఇదే స్ఫూర్తితో ప్రైవేటీకరణను అడ్డుకుంటామని, సెయిల్‌లో విలీనాన్ని సాధిస్తామని కార్మికసంఘాలు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రకటించాయి. కార్మికుల ఆందోళనలు పెద్దఎత్తున జరుగుతుండటంతో కార్మిక సంఘాలను యాజమాన్యం చర్చలకు పిలవక తప్పనిస్థితి ఏర్పడింది. బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకూ లేబర్ కమిషనర్ సమక్షంలో స్టీల్‌ప్లాంట్ యాజమాన్యానికి, కాంట్రాక్టు కార్మిక సంఘాలకు మధ్య సుదీర్ఘ చర్చలు నడిచాయి. చివరకు దిగివచ్చిన యాజమాన్యం ప్రస్తుతానికి కాంట్రాక్టు కార్మికులను ఎవరినీ తొలగించబోమని, ఇప్పటివరకు ఆన్‌లైన్‌లో తొలగించిన 3700 మంది కాంట్రాక్టు కార్మికుల లేబర్ పాస్‌లను తిరిగి పునరుద్ధరిస్తామని, అలాగే సిస్టంలో బయోమెట్రిక్ డేటాబేస్‌ను కూడా పునరుద్ధరిస్తామని చెప్పింది. పాత పద్ధతిలోనే గేట్ పాస్‌లను కొనసాగించడానికి అంగీకరించింది. కార్మికులకు హామీ ఏడు రోజులలో అన్‌లైన్‌లో పునరుద్ధరణ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపింది. ఈ చర్చల సందర్భంగా కార్మిక నేతలు మాట్లాడుతూ ఎవరికి అన్యాయం జరిగినా ఊరుకోబోమన్నారు. లేబర్ కమిషనర్ మహంతి మాట్లాడుతూ కార్మికుల ఉపాధి పరిరక్షణ, స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తి పెంపుదల వంటి అంశాలపై యాజమాన్యం దృష్టి సారించాలన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని, సొంతగనులు కేటాయించాలని, ప్రైవేటీకరణ విధానాలు మానుకోకపోతే తెలుగోడి సత్తా చూపుతామని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని అఖిలపక్ష కార్మిక సంఘాల నేతలు హెచ్చరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాల జెఏసి చేపట్టిన దీక్షల్లో భాగంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద దీక్షలు కొనసాగాయి.

## వంగవీటి పొలిటికల్ లైఫ్ టర్న్ కాబోతోందా..

విజయవాడ, అక్టోబరు 4, :వంగవీటి మోహన్ రంగ రాజకీయ వారసుడిగా తెరపైకి వచ్చారు రాధాకృష్ణ. కానీ సరైన రాజకీయ నిర్ణయాలు తీసుకోవడంలో ఆయన ఫెయిల్ అయ్యారు. అందుకే సుదీర్ఘకాలం పవర్ పాలిటిక్స్ కు దూరమయ్యారు.అయితే గత అనుభవాలను గుణపాఠాలుగా మార్చుకొని రాజకీయాలు చేశారు. ఈ ఎన్నికల్లో టిడిపి కూటమి గెలుపునకు కృషి చేశారు. ఎన్ని రకాల ఒత్తిళ్లు ఎదురైనా టిడిపిలోనే కొనసాగారు. ఇప్పుడు అదే రాధాకృష్ణ గుర్తింపునకు కారణమైంది. ఆయనకు త్వరలో పదవి వచ్చే అవకాశం కనిపిస్తోంది. చంద్రబాబు రాధాకృష్ణకు తగు రీతిలో గౌరవిస్తారని.. ఎమ్మెల్సీగా ఛాన్స్ ఇస్తారని ప్రచారం నడిచింది. ఇప్పుడు ఆ అవసరం వచ్చింది.కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వంగవీటి రాధాకృష్ణ పేరును టిడిపి హై కమాండ్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. తొలుత టిడిపి అభ్యర్థిగా మాజీమంత్రి ఆలపాటి రాజాను ఎంపిక చేసినట్లు ప్రచారం సాగింది. అయితే వైసిపి ఈ సీటు విషయంలో ప్రతిష్టాత్మకంగా ఉండడంతో.. వంగవీటి రాధా పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయంతో వైసిపి ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దాని నుంచి బయట పడాలంటే సరైన విజయం దక్కాలని భావిస్తోంది. అందుకే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. వైసీపీ అభ్యర్థిగా గౌతమ్ రెడ్డి పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.ఆయన వైయస్ కుటుంబానికి సమీప బంధువు. ఆపై బలమైన ఆర్థిక నేపథ్యం ఉంది. ఆయనను ఢీకొట్టాలంటే వంగవీటి రాధాకృష్ణ అయితే సరైన అభ్యర్థి అవుతారని టాక్ నడుస్తోంది.వంగవీటి రాధాకృష్ణ వైసీపీని వీడడానికి గౌతమ్ రెడ్డి ఒక కారణం. విజయవాడ రాజకీయాల్లో గౌతంరెడ్డి దూకుడుగా ఉంటారు. కార్మిక సంఘాల్లో మంచి పట్టు ఉంది. వైసీపీ ఆవిర్భావం నుంచి రాధాకృష్ణ జగన్ వెంట నడిచారు. అయితే గౌతమ్ రెడ్డి విజయవాడ రాజకీయాల్లో ఎంటర్ అయ్యేసరికి సీన్ మారింది. గౌతం రెడ్డికి రాధాకృష్ణతో విభేదాలు ఎదురయ్యాయి. అవే వంగవీటి మోహన్ రంగ పై గౌతమ్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు కారణమయ్యాయి. అయితే అప్పట్లో కనీసం గౌతమ్ రెడ్డిని మందలించలేదు జగన్. అది రాధాకృష్ణకు నచ్చలేదు. పైగా నచ్చిన సీటు నుంచి తప్పించడంతో రాధాకృష్ణ టిడిపి వైపు వచ్చారు. ఒక విధంగా చెప్పాలంటే గౌతంరెడ్డి వల్లనే రాధాకృష్ణ పార్టీ మారారు. ఇప్పుడు అదే గౌతమ్ రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిగా మారడంతో.. వంగవీటి రాధాకృష్ణను చంద్రబాబు ప్రయోగిస్తారని ప్రచారం నడుస్తోంది.2004లో తొలిసారిగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి అసెంబ్లీలో అడుగు పెట్టారు రాధాకృష్ణ. తండ్రి మోహన్ రంగ మరణం సమయానికి ఆయన బాలుడు. అయితే 2003లో వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేశారు. ఆ సమయంలో రాధాకృష్ణను చూసి రాజకీయాల్లోకి ఆహ్వానించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థిగా టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో గెలిచారు రాధాకృష్ణ. అయితే 2009 ఎన్నికల నాటికి ప్రజారాజ్యం పార్టీలో చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. జగన్ పిలుపుమేరకు

## గుడివాడ అభివృద్ధి.... ప్రజా సమస్యల పరిష్కారానికై....ఇప్పటికి 9సార్లు సీఎం చంద్రబాబును కలిశాను

### ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, రాబోవు ఐదేళ్లలో గుడివాడ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తూ.... రోడ్లు, డ్రైనేజీ వసతులను పూర్తిస్థాయిలో కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.గుడివాడ రూరల్ మండలం దొండపాడు గ్రామంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత గ్రామ సెంటర్లో ఎమ్మెల్యే రాముకు.... టిడిపి శ్రేణులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సెంటర్లో టిడిపి జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే రాము ప్రజా వేదికలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ప్రజలతో స్వయంగా మాట్లాడుతూ.... వారి వద్ద నుండి వినతుల అర్జీలను స్వీకరించారు.ప్రజా వేదికలో పాల్గొన్న అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము..... పలు సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడంతో హర్షం వ్యక్తం చేస్తు అర్జీదారులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ..... గుడివాడ నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజా సమస్యలపై.... ఇప్పటికి 9సార్లు సీఎం చంద్రబాబును కలిసినట్లు ఎమ్మెల్యే రాము తెలియచేశారు. గుడివాడ అభివృద్ధికి సీఎం చంద్రబాబు సానుకూలంగా ఉన్నారని ఆయన వెల్లడించారు.నియోజకవర్గంలోనీ ప్రతి గ్రామంలో.... ప్రతి ఇంటికి స్వయంగా తిరిగిన తనకు ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు.సూపర్ 6 పథకాల అమలతో పాటుగా..... రాష్ట్ర అభివృద్ధి.... ప్రజల శ్రేయస్సుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు.

ప్రస్థానం
తెలుగు దినపత్రిక
మన దేశం..మన హక్కు



# రహదారులు, ప్రాజెక్టుల అభివృద్ధికి శ్రీకారం

అమరావతి,అక్టోబర్4(ఆర్ఎన్ఎ): ఏపీ సీఎం చంద్రబాబు రహదారులు, ప్రాజెక్టుల అభివృద్ధికి శ్రీకారం చుట్టనున్నారు . గత ప్రభుత్వం హయాంలో రహదారులు, ప్రాజెక్టులు నిర్లక్షానికి గుర్యాయని. వాటిని పునరుద్ధరించి జాతీయ స్థాయిలో రహదారులు, ప్రాజెక్టులను పునరుద్ధరించాలని నిర్ణయానికివ వచ్చినట్లు తెలుస్తోంది. మళ్లీ విజన్ దిశగా అడుగులు వేయడం ప్రారంభించారు. నిన్న మొన్నటి వరకు అంటే సెప్టెంబరు మాసం అంతా కూడా రెండు కీలక విషయాలతోనే పాలన సరిపోయిం ది. దీంతో ప్రభుత్వం పరంగా పెద్దగా ఏమీ చేయలేకపోయారు. ఎలాంటి నిర్ణయాలు కూడా తీసుకోలేక పోయారు. సెప్టెంబరు 1 నుంచి 15 వరకు రాష్ట్రంలో వరదలు, తుఫానులతోనే కాలం గడిచిపోయింది. వీటి నుంచి ప్రజలను రక్షించడం.. సమీక్షలు.. సాయం అంటూ కాలం కరిగిపోయింది. దీనికితోడు కృష్ణానదిలో 4 ఐరన్ పడవల వ్యవహారం కూడా సర్కారుకు తలనొప్పిగా మారింది. ఈ విషయాల నుంచి కొంత బయటకు వచ్చే సమయంలో ఆ తర్వాత.. 15 రోజులు కూడా తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారం తెరమీదికి వచ్చింది. ఈ పరిణామాలతో సెప్టెంబరు మాసం అంతా కూడా గడిచి పోయింది. ఇక, ఇప్పుడు అక్టోబరు ప్రారంభం నుంచి చంద్రబాబు రూటు మార్చేశారు. ముందుగానే నిర్దేశించుకున్న మేరకు నూతన మద్యం విధానాన్ని తీసుకువచ్చారు. అదేవిధంగా ఇప్పుడు కీలకమైన రెండు నిర్ణయాలను అమలు చేసే దిశగా అడుగులు ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రహదారులు, ప్రాజెక్టుల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా పీ-4 పథకానికి ఆయన పచ్చ జెండా ఊపారు. దీని ప్రకారం.. పబ్లిక్-ప్రైవేట్-ప్రభుత్వం-పార్టనర్ షిప్(పీ-4) కింద రహదా రులను అభివృద్ధి చేయనున్నారు. ముఖ్యంగా స్టేట్ హైవేస్‌ను ఈ పథకం కిందే డెవలప్ చేసేందుకు మార్గనిర్దేశం చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే ఆరు మాసాల్లో రోడ్లు అద్దాల్లా మెరిసేలా నిర్ణయం తీసుకున్నారు. ఇక, మరో కీలక నిర్ణయం గ్రోత్ రేట్‌ను 15 శాతానికి చేర్చడం. ప్రస్తుతం రాష్ట్ర గ్రోత్ రేట్ 7.8 శాతంగా ఉంది. అయితే.. మౌలిక వసతుల కల్పన,ఉ పాధి, విద్యారంగాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా.. ప్రజల ఆదాయ వృద్ధి రేటు తదనుగుణంగా రాష్ట్ర వృద్ధిని కూడా 15 శాతానికి పెంచేందుకు అవసరమైన నిర్ణయాలు తీసుకుంటారు. వచ్చేరెండున్నరేళ్లలో రాష్ట్ర స్థూల ఉత్పత్తులు కూడా పెంచనున్నారు. దీంతో రాష్ట్ర వృద్ధిని 15 శాతానికి పెంచాలని నిర్ణయించారు. ఈ పరిణామాలతో చంద్రబాబు తిరిగి విజన్ దిశగా అడుగులు ప్రారంభించినట్టు అయింది.

# నాకో పదవి అంటున్న సోము...

రాజమండ్రి, అక్టోబరు 4, సోము వీర్రాజు.. పరిచయం అక్కర్లేని పేరు. ఆయన ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నన్నాళ్లూ జగన్ భజన చేసి తరించారు. జగన్ అడ్డగోలు నిర్ణయాలను, విధానాలనూ రాజును మించిన రాజభక్తి అన్న స్థాయిలో మద్దతు తెలిపి పునీతులయ్యారు. ఒక సమయంలో ఆయన బీజేపీ అధిష్ఠానానికి రాసిన లేఖలో అప్పట్లో రాష్ట్రంలో విపక్ష నేతగా ఉన్న చంద్రబాబు కారణంగా ఏపీలో బీజేపీ పరిస్థితి నానాటికీ తీసికట్టు నాగంభొట్లు అన్నట్లుగా తయారైందని పేర్కొన్నారు. ఆయన ఆ లేఖ రాసిన సమయంలో తెలుగుదేశం పార్టీ ఇప్పుడు అధికారంలో లేదు.. అధికారంలో ఉన్న వైసీపీతో సోము వీర్రాజు అంటకాగుతున్నారు. ఆయన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కూడా. ఆ హోదాలో ఉన్న ఆయన రాష్ట్ర పార్టీ బలహీనం కావడానికి విపక్ష నేత కారణం అంటూ అధిష్ఠానానికి లేఖ రాయడాన్ని బీజేపీ శ్రేణులే తప్పుపట్టాయి.అదొక్కటే కాదు.. ఆయన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నంత కాలం ఆయన టార్గెట్ తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీ అధినేత చంద్రబాబు అన్నట్లుగా విమర్శలతో చెలరేగిపోయారు. జగన్ కు వంత పాడటం కోసం ఆయన ఒంటెత్తు పోకడలకు పోయారు. అప్పట్లో ఆయన తీరును సొంత పార్టీకి చెందిన రాష్ట్ర నాయకులే జీర్ణించుకోలేకపోయారు. రాష్ట్రంలో అంతంత మాత్రంగానే ఉన్న బీజేపీని కనీసం ఉనికి మాత్రంగా కూడా లేకుండా చేయడమే లక్ష్యమా అన్నట్లుగా అప్పట్లో సోము వీర్రాజు తీరు ఉండేది.సోము వీర్రాజు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బీజేపీలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రం నుంచి ఒక ప్రతినిధి వర్గం హస్తినకు వెళ్లి మరీ సోము వీర్రాజుపై అధిష్ఠానానికి ఫిర్యాదు చేసింది.



దానిపై సీరియస్ గా స్పందించిన బీజేపీ హైకమాండ్ వెంటనే పార్టీ రాష్ట్ర వ్యవహారల ఇన్ చార్జ్, అప్పటి కేంద్ర మంత్రి మురళీధరన్ ను రాష్ట్రానికి పంపింది. ఆయన నేరుగా రాజమహేంద్ర వరం వచ్చి పార్టీ నేతలతో బేటీ అయ్యారు. ఈ భేటీలో కూడా సోము వీర్రాజుపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అప్పట్లో ఏపీలో జగన్ ప్రభుత్వ అవినీతిపై చార్జిషీట్ దాఖలు చేయాలని స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశించినా సోము వీర్రాజు నేతృత్వంలోని పార్టీ రాష్ట్ర శాఖ ఆ పని చేయలేదు. ఇదంతా ఎందుకుంటే సోము వీర్రాజు ఎంతగా జగన్ భజనలో తరించారో చెప్పడానికే. అటువంటి సోము వీర్రాజు ఇప్పుడు స్వరం మార్చేశారు. చంద్రబాబు భజనకు రెడీ అయిపోయారు. తిరుమలలో స్వచ్ఛమైన లడ్డు తయారు చేసి భక్తులకు అందించే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని చెప్పారు. అందుకు చంద్రబాబు తరఫున తానూ పూచీ అని వాకృచ్చారు. తిరుమల వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధోరణి హేయం అని విమర్శలు గుప్పించారు.జగన్ అధికారంలో ఉండగా మంచి చెడూ మరిచి ఆయనతో అంటకాగిని సోము వీర్రాజును ఇప్పుడు బీజేపీలో పట్టించుకునే నాథుడే లేరు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో బీజేపీ కూడా భాగస్వామే. ఏదో ఒక నామినేటెడ్ పోస్టు, కనీసం ఎమ్మెల్సీ అంటూ సోము వీర్రాజు వెంపర్లాడుతున్నా బీజేపీ హైకమాండ్ పట్టించుకోవడం లేదు. దీంతో మళ్లీ పార్టీ అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకోవడానికే సోము వీర్రాజు స్వరం మార్చారని బీజేపీ శ్రేణులే అంటున్నాయి. ఇక తెలుగుదేశం వర్గాలైతే సోము వీర్రాజును వీర లెవెల్లో ట్రోల్ చేస్తున్నాయి.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

కాకినాడ ,కాకినాడ జిల్లా కేంద్రం కాకినాడ నగరంలోని రామారావు పేట లో మందు పార్టీ చేసుకుంటూ పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నారు. ఈ సమాచారం పోలీసులకు తెలిసింది .తొలుత క్రైమ్ సీఐ కృష్ణ బృందం దాడి చేసింది . ఇది టూ టౌన్ పరిధిలో ఉండడంతో టూ టౌన్ సి ఐ చేరుకోవడంతో క్రైమ్ సీఐ బృందం వెళ్లిపోయింది.

# షర్మిల సొంత అజెండా పై నేతల గుర్రు..

విజయవాడ, అక్టోబరు 4, వైఎస్ షర్మిలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆగ్రహంతో ఉన్నాయా? ఉన్న కొద్దిపాటి మంది సీనియర్లు ఆమెను వ్యతిరేకిస్తున్నారా? ఆమెపై హై కమాండ్ కు ఫిర్యాదులు వెళుతున్నాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. తెలంగాణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేరిట రాజకీయ కార్యకలాపాలు ప్రారంభించారు షర్మిల. సుదీర్ఘకాలం తెలంగాణలో కూడా పాదయాత్ర చేశారు. కానీ అనుకున్న స్థాయిలో తెలంగాణ ప్రజల నుంచి స్పందన రాలేదు. దీంతో గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు షర్మిల. అటు తరువాత కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ సమక్షంలో పార్టీలో చేరారు. గతంలో తన సోదరుడు జగన్ కాంగ్రెస్ పార్టీని విభేదించి బయటకు వచ్చినప్పుడు ఆయనకు బాహటంగా మద్దతు తెలిపారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పై విపరీతమైన వ్యాఖ్యలు చేశారు. కానీ అదే కాంగ్రెస్ పార్టీలో చేరి అందరి దృష్టిని ఆకర్షించారు. జగన్ దూకుడుకు కళ్లెం వేయాలని భావించిన కాంగ్రెస్ పార్టీ.. షర్మిలను ప్రయోగించింది. ఏపీ కాంగ్రెస్ పగ్గాలు అప్పగించింది. కాంగ్రెస్ పార్టీలో ఉన్న పరిమితమైన సీనియర్ నాయకులు ఆమె రాకను ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలుపేతానికి ఆమె కారణమవుతారని భావించారు. కానీ ఎన్నికల్లో కనీస స్థాయిలో కూడా కాంగ్రెస్ పార్టీ బలం పెరగలేదు. ఎన్నికల తరువాత కూడా ఆమె వైఖరి మారలేదు. సొంత అజెండాతో ముందుకెళ్లడంతో సీనియర్లు నేరుగా అధిష్టానానికి ఫిర్యాదులు చేసినట్లు సమాచారం.షర్మిల నియామకం జగన్ కు ఇబ్బందికరంగా మారింది. కానీ కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది.గతంలో ఏపీలో కాంగ్రెస్ పార్టీకి ఎనలేని ఆదరణ ఉ ఒడేది.రాజశేఖర్ రెడ్డి మరణం,రాష్ట్ర విభజన,వైసిపి ఆవిర్భావంతో.. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో పలుచన అయ్యింది. పార్టీ నుంచి గుంప గుత్తిగా నేతలు వైసీపీలో చేరిపోయారు. కాంగ్రెస్ ఓట్ బ్యాంక్ సైతం వైసీపీ వైపు టర్న్ అయ్యింది.అయితే షర్మిలకు బాధ్యతలు అప్పగించిన తర్వాత క్యాడర్ ఇటు వస్తుందని హై కమాండ్ భావించింది.అందుకే ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి నేతల ఆదరణ పెరిగింది.కొత్త ఓటింగ్ శాతం పెరుగుతుందని భావించి చాలామంది టిక్కెట్లు ఆశించారు.ఎన్నికల్లో పోటీ చేశారు. కానీ ఒక్కరంటే ఒక్కరు కూడా డిపాజిట్ దక్కించుకోలేదు. కడప పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసిన షర్మిల మూడో స్థానానికి పరిమితం అయ్యారు.అయితే కాంగ్రెస్ అసలు లక్ష్యం నెరవేరింది. ఏపీలో తనను దారుణంగా దెబ్బతీసిన జగన్అధికారానికి దూరం కావడం ఆ పార్టీకి ఉపశమనం కలిగించే విషయం.ఈ విషయంలో షర్మిలకు మంచి మార్కులు పడ్డాయి. జగన్ దారుణ పరాజయం వెనుక షర్మిల ఉన్నారన్నది ఒక ప్రధాన విశ్లేషణ. అయితే ఇప్పుడు ఎన్నికలు ముగిసి దాదాపు 6 నెలలు అవుతుంది. వైసీపీ అధికారానికి దూరమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.కానీ ఇంకా షర్మిల వ్యక్తిగత అజెండాతో ముందుకు వెళుతున్నట్లు విమర్శలు ఉన్నాయి.ఆమెను కాంగ్రెస్ పార్టీలోకి

ఆహ్వానించిన సీనియర్ నేత రఘువీరారెడ్డి ఏకంగా అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఏపీలో షర్మిల వ్యక్తిగత అజెండా ఒక్కసారి పరిశీలించండి అన్నది ఆ ఫిర్యాదు సారాంశం. అయితే అంతకంటే ముందే టిక్కెట్ల కోసం డబ్బులు వసూలు చేశారని చాలామంది నేతలు ఫిర్యాదు చేశారు. ఇలా వరుస ఫిర్యాదులతో హై కమాండ్ సీరియస్ గా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఆమెను మార్చుతారా? లేకుంటే మందలిస్తారా? అన్నది చూడాలి.

# వైసీపీ లీడర్లు బౌన్స్ బ్యాక్ అవుతున్నారా? చంద్రబాబే కారణమా?

విజయవాడ, అక్టోబరు 4,ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయింది. ఈ వంద రోజుల కాలంలో అనేక రాజకీయ పరిణామాలు జరిగాయి. అయితే దాదాపు మూడు నెలల నుంచి వైసీపీ నేతలు పార్టీకి దూరంగా ఉంటున్నారు. మీడియా సమావేశంలో అంబటి రాంబాబు, కాకాణి గోవర్ధన్ రెడ్డి వంటి వారు మాత్రమే స్పందిస్తున్నారు తప్పించి మిగిలిన వారు మౌనంగానే ఉంటున్నారు. మరో వైపు అనేక మంది వైసీపీ నేతలు కేసులు ఎదుర్కొంటున్నారు. అందరూ నేతలు ముందస్తు బెయిల్ తెచ్చుకుని కొంత ఊరట పొందారు. కానీ తిరుమల లడ్డూ వివాదం తర్వాత వైసీపీ నేతలు అందరూ యాక్టివ్ అవుతున్నట్లే కనపడుతుంది. లడ్డూ వివాదాన్ని చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌లు అనవసరంగా సాగదీయడంతో వైసీపీకి పెద్దయెత్తున డ్యామేజీ అవుతుందని భావించిన వైసీపీ నేతలు తిరిగి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించడానికి సిద్ధమవుతున్నట్లు కనపడుతుంది. లడ్డూ వివాదాన్ని పెద్దది చేయకపోతే మరికొంత కాలం వైసీపీ నేతలు తమ వ్యాపారాలు, లేక రెస్ట్ మోడ్ లోనే ఉండేవారంటున్నారు. కానీ చంద్రబాబు లడ్డూ వివాదాన్ని లాగుతూ, పీకుతున్నందున తమకు వచ్చే ఎన్నికల్లో హిందూ ఓటు బ్యాంకు దూరమవుతుందని భావించి పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు అడుగులు వేస్తున్నారు. ఇన్నాళ్లు నియోజకవర్గాలకు దూరంగా ఉన్న నేతలు ఒక్కసారి ఫ్రేమ్ లో కనపడటంతో వైసీపీ క్యాడర్ లోనూ ఉత్సాహం కనిపిస్తుంది. వైసీపీ నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీ, పేర్ని నాని వంటి వారు తిరిగి యాక్టివ్ కావడంతో ఇక మిగిలిన లీడర్లు కూడా వరసగా పార్టీలో చురుగ్గా పాల్గొంటారంటున్నారు. ఇది క్యాడర్ లో కొంత ధైర్యాన్ని ఇచ్చే అంశంగానే చెప్పాలి. కొడాలి నాని గుడివాడలో ఓడిపోవడమే అతని వర్గానికి షాకింగ్‌గా చెప్పాలి. ఎందుకంటే ఏ పార్టీ నుంచి అయినా ఏ గుర్తు మీద అయినా గెలిచి సత్తా చాటే కొడాలి నాని ఓటమిని క్యాడర్ కూడా జీర్ణించుకోలేకపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు మీద వ్యక్తిగత దూషణలు కూడా చేసింది ఆయనే. లోకేష్ ను కూడా అనేక సార్లు అనకూడని మాటలు అని టీడీపీకి ప్రధాన శత్రువుగా మారారు. వల్లభనేని వంశీ కూడా... ఇక వల్లభనేని వంశీ కూడా అంతే. గన్నవరం నియోజకవర్గంలో 2019లో టీడీపీ నుంచి గెలిచి వైసీపీకి మద్దతుదారిగా నిలిచారు. చంద్రబాబు కుటుంబాన్ని కూడా దూషించారన్న విమర్శలు ఎదుర్కొన్నారు. ఇలా ఇద్దరు నేతలు ఒకే సామాజికవర్గానికి చెందిన నేతలు కావడంతో సహజంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారినే టార్గెట్ చేస్తుందని అందరూ భావించారు. ఇప్పుడు వందరోజుల దాటిన తర్వాత లడ్డూ వివాదం మరింత ముదురుతుండటంతో కీలక నేతలు ఎంట్రీ ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇంకా అనేక మంది వైసీపీ నేతలు రోడ్డు మీదకు వస్తున్నారంటూ వైసీపీ సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు కనిపిస్తున్నాయి. మరి చూడాలి.. ఏంజరుగుతుందనేది

# దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రూ. 21 వేల కోట్లతో అభివృద్ధి పనులు : జీఎం

అమరావతి : దక్షిణ మధ్య రైల్వే పరిధిలో సుమారు రూ.21 వేల కోట్లతో వివిధ రైల్వే ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని ఎస్‌సీఆర్ జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు. శుక్రవారం విజయవాడలోని రైల్వే ఈటీటీసీ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే పెండింగ్ ప్రాజెక్టులపై సమావేశాన్ని నిర్వహించారు.రాజధాని అమరావతి కోసం కొత్తగా రైల్వేలైను సర్వే పూర్తయ్యిందని వెల్లడించారు. ఎర్రుపాలెం- అమరావతి-నంబూరు మీదుగా కొత్త రైల్వేలైనుకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపి, నిధులు కేటాయించగానే కొత్త రైల్వే లైను పనులు ప్రారంభిస్తామని వివరించారు. ఏపీలో 73 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నామని అన్నారు.2024-25 రైల్వేబడ్జెట్‌లో ఏపీకి రూ. 9,154 కోట్లు మంజూరయ్యాయని జీఎం ప్రకటించారు. మచిలిపట్నం-బాపట్ల- రేపల్లె రైల్వే లైన్ కోసం ఎంపీలు ప్రతిపాదనలు ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని



చంద్రశేఖర్, ఎంపీలు కేశినేని శివనాథ్, పంచలింగాల నాగరాజు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ హిందూ ఐకాన్ గా పవన్

తిరుపతి, అక్టోబరు4, తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాద తయారీకి వినియోగించే నెయ్యి కల్తీ అయిన విషయాన్ని చంద్రబాబు బయటపెట్టిన తర్వాత పవన్ కల్యాణ్‌లో సనాతన ధర్మ పరిరక్షణ రాజకీయాలు మేలుకున్నారు. డిప్యూటీ సీఎంగా అధికారం చేపట్టిన తర్వాత వంద రోజుల పాటు ఆయన ఎక్కడా పెద్దగా ప్రసంగించలేదు. కనీ వంద రోజుల తర్వాత లడ్డూ ఇష్యూ తర్వాత ఆయనలోని పాత రాజకీయనాయకుడు కనిపించాడు. సెక్యూలరిజం పేరుతో హిందూత్వాన్ని మాత్రమే విమర్శిస్తున్న వారికి.. సనాతన ధర్మాన్ని కాపాడేందుకు రంగంలోకి దిగుతున్నట్లుగా సంకేతాలు పంపారు. వారాహి డిక్లరేషన్ కూడా ప్రకటించ బోతున్నారు. ఇప్పుడు ఇదే అంశంపై తమిళనాడులోనూ ఆయన ఓ ఇంటర్వ్యూ ద్వారా పాపులర్ అయ్యారు. తమిళనాడులో పవన్ కల్యాణ్ అంత సుపరిచితుడు కాదు. ఆయన తెలుగులోనే సూపర్ స్టార్. తమిళవాసులకు పెద్దగా తెలియదు. మర తెలుగులో తమిళ హీరోలు ఎలా తెలుసో పవన్ కూడా అంతే. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అక్కడ రాజకీయాలంటే ఆసక్తి ఉన్న వారికి కూడా బాగా చిరపరిచితం అయ్యాడు. తమిళనాడులో భావజాలాలు, సిద్ధాంతాల మధ్య పోరాటమే రాజకీయంగా ఉంటుంది. అలాంటి సమయంలో పవన్ ప్రారంభించిన సనాతన ధర్మ రక్షణ హాట్ టాపిక్ అయింది. అందుకే ఓ పాపులర్ టీవీ చానల్ ఆయనను దాదాపుగా గంటన్నర పాటు ఇంటర్వ్యూ చేసింది. ఇందులో పవన్ కల్యాణ్ ప్రధానంగా తమిళ అంశాలు, హిందూత్వంపైనే మాట్లాడారు. తడబడకుండా తమిళ సంస్కృతిపై ఆయన చెప్పిన మాటలు.. అక్కడి ప్రజల్ని ఆకట్టుకున్నాయి. పవన్ కల్యాణ్ చెన్నైలోనే పెరిగారు. సోదరుడు చిరంజీవి హీరోగా మంచి పీక్ స్టేజ్ లో ఉన్నప్పుడు చెన్నైలోనే గడిపారు. అందుకే ఆయనకు తమిళం అనర్గళంగా వచ్చు. తెలుగు ఇండస్ట్రీ హైదరాబాద్ వచ్చేసిన తర్వాత చెన్నైతో అనుబంధం తగ్గిపోయింది కానీ.. భాషను మాత్రం ఆయన మర్చిపోలేదు. తమిళ టెక్నిషియన్లతో ఇప్పటికీ పని చేస్తూంటారు. తమిళంలో ఆయన ఇచ్చిన సమాధానాలు ప్రజల్ని ఫిదా చేశాయి. పవన్ కల్యాణ్ పై అక్కడి ప్రజల్లో ఇప్పటి వరకూ ఉన్న ఇమేజ్ ను పూర్తిగా మార్చేశాయన్న అభిప్రాయాలను తమిళనాడు వాసులు సోషల్ మీడియాలో వ్యక్తం చేస్తున్నారు. దక్షిణాది హిందూత్వ ఫేస్ గా పవన్ కల్యాణ్ ఎదుగుతున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. అందకే వారాహి డిక్లరేషన్ ను ఆయన ప్రకటించబోతున్నారు. అందులో ఖచ్చితంగా మరింత ఎక్కువగా సనాతన ధర్మం కోసం తాను చేయబోయే కార్యక్రమాల్ని ప్రకటించే అవకాశం ఉంది. పవన్ రాజకీయం కోసం ఈ సనాతన ధర్మ రక్షణ పోరాటం చేయకపోవచ్చు కానీ.. ఆ పోరాటం చుట్టూ రాజకీయం అయితే ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఆయనకు మంచి ఫాలోయింగ్ ఉంది. తమిళనాడులోనూ ఆయన ఇప్పు?డు వైరల్ గా మారారు. వచ్చే కొద్ది రోజుల్లో ఆయన కర్ణాటక,కేరళల్లోనూ పర్యటించినా ఆశ్చర్యం లేదు. మొత్తంగా పవన్ రాజకీయం మాత్రం వ్యూహాత్మకంగా సాగుతోందని అనుకోవచ్చు.

# లాయర్ ఖర్చు..ఎవరిది...

తిరుమల, అక్టోబరు 4, తిరుమల లడ్డు వ్యవహారం యూటర్న్ తీసుకుంది. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇవ్వడం హాట్ టాపిక్ గా మారింది. కోట్లాదిమంది భక్తుల మనోభావాల విషయంలో.. రాష్ట్ర సీఎం గా ఉన్న చంద్రబాబు బాధ్యత రాహిత్యంగా ప్రకటనలు చేస్తే ఎలా అని అర్థం వచ్చేలా తప్పు పట్టింది.ఆధారాలు లేకుండా,సెకండ్ ఒపీనియన్ తీసుకోకుండా ఎలా బయటకు వెల్లడిస్తారని ప్రశ్నించింది. టీటీడీ లడ్డు తయారీకి సంబంధించి..నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందని చంద్రబాబు ఎన్డీఏ శాసనసభ పక్ష సమావేశంలో ప్రస్తావించారు. అక్కడి నుంచి రచ్చ ప్రారంభమైంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. అయితే సిట్ విచారణ నిలిపివేయాలని, సీబీఐ దర్యాప్తు ఏర్పాటు చేయాలని వైసీపీ నేత వైవి సుబ్బారెడ్డి, బిజెపి మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై సుప్రీంకోర్టులో విచారణ ప్రారంభం అయింది. అయితే టీటీడీ తరుపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్ర వాదించారు.బలమైన వాదనలు వినిపించారు. ఇఅయితే ఈ కేసులో సిద్ధార్థ లూథ్ర ఎంటర్ కావడం చర్చకు దారితీస్తోంది. గతంలో చంద్రబాబుపై అక్రమ కేసుల్లో వాదనలు వినిపించారు ఆయన.చంద్రబాబుపై అవినీతి కేసులు నమోదైన సంగతి తెలిసిందే. దాదాపు 52 రోజులు పాటు ఆయన రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.ఆ సమయంలో ఆయన ఏసీబీ కోర్టు నుంచి మళ్లీ సుప్రీంకోర్టు వరకు చంద్రబాబు తరఫున వాదనలు వినిపించారు. చివరకు చంద్రబాబుకు బెయిల్ వచ్చేలా చేశారు. అయితే అప్పట్లో సిద్ధార్థ లూథ్ర పెద్ద చర్చకు దారి తీశారు.లూథ్ర సుప్రీంకోర్టులో సీనియర్ మోస్ట్ లాయర్. ఎన్నో కేసుల్లో విజయం సాధించారు. సక్సెస్ ఫుల్ లాయర్ కావడంతో నిత్యం బిజీగా ఉంటారు. ఒక్కో కేసు విచారణకు లక్షల్లో తీసుకుంటారని ప్రచారం ఉంది. గంటలకు లక్షలు తీసుకుంటారని కూడా టాక్ నడిచింది. దేశంలో ఏ కోర్టులనైనా వాదించేందుకు సిద్ధమని..ప్రత్యేక విమానాల్లో వచ్చి వాదించిన సందర్భాలు కూడా ఉన్నాయని ఎన్నో రకాల విశ్లేషణలు ఉన్నాయి. అటువంటి సిద్ధార్థ లూథ్ర ఇప్పుడు టిటిడి లడ్డు కేసులో వాదనలు వినిపించడం విశేషం.అప్పట్లో చంద్రబాబు టిడిపి అధినేత. ఓ రాజకీయ పార్టీ నాయకుడు. కచ్చితంగా టిడిపి లాయర్ ఖర్చులు అప్పట్లో భరించి ఉంటుంది. కానీ ఇప్పుడు టీటీడీ లడ్డు వివాదం కేసులో లూథ్ర వాదనలు వినిపిస్తున్నారు. అయితే ఆయనకు ఫీజు టీటీడీ చెల్లిస్తుందా?లేకుంటే ప్రభుత్వం చెల్లిస్తుందా? అన్నది హాట్ టాపిక్ అవుతోంది. లక్షలాది రూపాయలు ఫీజు రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. అందుకే ఎవరు చెల్లిస్తారో?అన్నది మాత్రం బయటకు తెలియడం లేదు. టీటీడీ చెల్లిస్తే మాత్రం ప్రత్యర్థులకు ప్రచారాస్త్రంగా మారే అవకాశం ఉంది.

# తమ్మినేని దారెటు...



శ్రీకాకుళం, అక్టోబరు 4, పాలిటిక్స్ ఈజ్ ఆల్‌వేస్ ఇంట్రెస్టింగ్. పైగా పేరున్న నేత పదవిలో ఉన్నా లేకపోయినా హాట్ టాపికే. ఏపీలో అలాంటి కటౌటే తమ్మినేని సీతారాం. ఫైర్ బ్రాండ్‌గా..పదవి ఉన్నా.. లేకపోయినా..తనకంటూ ఓ సెపరేట్ స్టైల్ ఉంటుంది. ప్రత్యర్థులపై మాటల తూటాలతో విరుచుకుపడుతుంటారు. అలాంటి సీనియర్ నేతకు ఇప్పుడు కొత్త కష్టం వచ్చి పడిందట. దశాబ్దాలుగా తను కంచుకోటగా తయారు చేసుకున్న నియోజకవర్గం చేజారిపోతుందన్న భయం వెంటాడుతోందట.ఐదుసార్లు ఎమ్మెల్యేగా..మంత్రిగా, ఏపీ శాసనసభాపతిగా..పనిచేశారు తమ్మినేని సీతారాం. మూడు దశాబ్దాలుగా ఆమదాలవలస నియోజకవర్గాన్ని తన అడ్డాగా మార్చుకున్నారు. అయితే ఆయన 2019లో ఎమ్మెల్యేగా గెలిచి స్పీకర్ అయిన తర్వాత ఆమదాలవలస నియోజకవర్గంలో పరిస్థితులు మారుతూ వచ్చాయి. స్వపక్షంలోనే విపక్షం తయారైంది. సీతారాం గెలుపు కోసం కష్టపడ్డ నేతలే ఆయనపై తిరుగుబాటు చేశారు. సువ్వారిగాంధీ లాంటి సీనియర్ నేత.. ఏకంగా తమ్మినేని సీతారాంపై రెబల్‌గా పోటీ చేశారు. నియోజకవర్గంలో సొంత పార్టీలో వ్యతిరేకతకు తమ్మినేని కుటుంబ సభ్యులే కారణమన్న టాక్ జిల్లాలో గట్టిగా వినిస్తోంది.ఇటీవల శ్రీకాకుళం జిల్లా ముఖ్యనేతలతో వైసీపీ అధినేత జగన్ సమావేశం అయ్యారు. ఆ మీటింగ్ తర్వాత తమ్మినేని సీతారాంకు శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ ఇంచార్జ్‌గా బాధ్యతలు అప్పగించడం ఇప్పుడు కొత్త చర్చకు దారితీసింది. తమ్మినేనిని వచ్చే ఎన్నికల్లో పార్లమెంట్ బరిలో దింపుతారని.. ఆమదాలవలస నియోజకవర్గ బాధ్యతలు కొత్త నాయకుడికి అప్పగించేందుకు అధిష్టానం కసరత్తు చేస్తోందంటూ వైసీపీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. తమ్మినేని సీతారాం కొడుకు చిరంజీవి నాగ్ ఆమదాలవలస రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్నారు. అయితే అనేక మంది వైసీపీ ద్వితీయస్థాయి నేతలు చిరంజీవి నాగ్ నాయకత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీంతో ఆమదాలవలసకు కొత్త నాయకుడు కావాలన్న చర్చ క్యాడర్‌లో గట్టిగానే నడుస్తోంది.వయస్సు రిత్యా తమ్మినేని వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అన్నది కూడా డౌట్. దీంతో తన కుమారుడ్ని ఎలాగైనా ఆమదాలవలస నుంచి బరిలో దించాలన్న ప్లాన్ చేస్తున్నారట. స్థానిక నాయకుల నుంచి మాత్రం వ్యతిరేకత వ్యక్తం అవుతుండటంతో..తన వారసుడి రాజకీయ భవితవ్యంపై తెగ బెంగ పెట్టుకున్నారట. తాను నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉంటేనైనా కొడుకుకు టికెట్ కోసం ఫైట్ చేసే వాడినని.. తనను పార్లమెంట్ ఇంచార్జ్‌గా వేశారని బాధ పడుతున్నారట. మరి నియోజకవర్గంపై ఉన్న పట్టుతో కొడుకుకే ఇంచార్జ్ బాధ్యతలు వచ్చేలా లాబీయింగ్ చేస్తారా లేక..ఆమదాలవలస నియోజకవర్గానికి తమ్మినేని సీతారం గుడ్ బై చెబుతారో వెయిట్ చేయాల్సిందే

## అర్ధరాత్రి రెండు గంటల వరకు పూజలు

కాకినాడ,కాకినాడ జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు రెండో రోజుకు చేరుకున్నాయి. మొదటి రోజు అర్ధరాత్రి రెండు గంటల వరకు పూజలు జరిగాయి .రెండో రోజు శుక్రవారం తెల్లవారుజాము నుంచి తిరిగి భక్తులు ఆలయాలకు చేరుకుంటున్నారు.నవరాత్రులలో అమ్మవారికి ప్రీతికరమైనది శుక్రవారం, మూలా నక్షత్రం. రెండో రోజే శుక్రవారం రావడంతో ఆలయాలకు వస్తున్న భక్తుల సంఖ్య పెరుగుతోంది.

## సిఐటీయు పోరాట ఫలితంగా ఆశా వర్కర్ ను విధుల్లోకి తీసుకుంటున్న ప్రభుత్వం

కుక్కునూరు అక్టోబర్ 4 : టి.నర్సాపురం ఆశా వర్కర్ లక్ష్మీమంగను ప్రభుత్వం విధుల్లోకి తీసుకోబోతుంది అని సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ అన్నారు. శుక్రవారం నాడు సుందరయ్య భవనం ప్రజా సంఘాలు కార్యాలయం నుండి సాయికిరణ్ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ టి.నరసాపురం మెడికల్ ఆఫీసర్,ఎం.ఎల్.హెచ్.పి



నాగబాబు ఆశా వర్కర్ లక్ష్మీమంగ పై అధికార వేధింపులు గురి చేసి,చెయ్యని తప్పుకి 7 రోజులు క్రితం అక్రమంగా తొలగించారు. అక్రమ తొలగింపుకు వ్యతిరేకంగా 6 రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో ఆశాలు ధర్నాలు చేసి, 6వ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వం హాస్పిటల్ ముందు విధులు బైకాట్ చేసి ఐక్యంగా ధర్నాలు చేయడం జరిగింది. టి.నరసాపురం లో ఆశా ధర్నా వద్దకు వచ్చి ఎమ్మెల్యే బాలరాజు సమస్య అడిగి తెలుసుకుని తొలగింపుకు కారణమైన డాక్టర్ ను ముసునూరు బదిలీ చేసి, నాగబాబు పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని, ఆశా వర్కర్ లక్ష్మీమంగను తిరిగి విధుల్లోకి తీసుకుంటాము అని భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బలరాజుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని న్యాయమైన పోరాటానికి ఎంతటి వారైనా దిగిరావాల్సిందే అని కార్మికుల పోరాటానికి సిఐటియు ఎప్పుడు అండగా ఉంటుందని సాయికిరణ్ అన్నారు. కార్మికులపై అక్రమ తొలగింపులు చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అక్రమ తొలగింపులకు కారణం అయ్యేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని కార్మికులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. పోరాడితే పోయేదేమి లేదని బానిస సంకెళ్లు విముక్తి తప్ప కావున కార్మికుల సమస్యలుపై ఐక్యం కావాలని పిలుపునిచ్చారు.

## ఉచిత ఇసుక విధానం కాకుండా ఆచరణలో కూడా అమలు చేయాలి





కుకునూరు ప్రస్థానం న్యూస్ఉచిత ఇసుక విధానం కాకుండా ఆచరణలో కూడా అమలు చేయాలని, అందరికీ అందుబాటులోకి తేవాలని, భవన నిర్మాణ రంగ కార్మికుల ఉపాధిని కాపాడాలని కోరుతూ శుక్రవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. అనంతరం వినతి పత్రాన్ని తాసిల్దారుకు అందించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎర్రంశెట్టి నాగేంద్రరావు మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానం పేరుతో గత ప్రభుత్వం కంటే ఇసుక ధరలను విపరీతంగా పెంచి ఇసుకను అందుబాటులో లేకుండా చేసిన రాష్ట్ర ప్రభుత్వం తీరుని విమర్శించారు. తక్షణం ఎన్నికల హామీలు ఇచ్చిన ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పట్ల లక్ష్మయ్య, పూల దాస్ రమేష్, ఎస్కే మహబూబ్ పాషా, ఎండి పుల్లు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన భాగ్యలక్ష్మి

**ఎంపీడీవోను సన్మానిస్తున్న పంచాయతీ కార్యదర్శులు. సిబ్బంది.**

నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-రుద్రవరం మండల ఎంపీడీవో గా భాగ్యలక్ష్మి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఇక్కడ ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న మధుసూదన్ రెడ్డి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వెలుగోడు బదిలీ అయినందున ఆయన స్థానంలో నేడు బాధ్యతలు స్వీకరించానని ఆమె తెలిపారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం



ఎంపీడీవోను మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఏవో వరలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ షద్రక్ బాబు, జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణ, పంచాయతీ ఈవో సుబ్బారావు, తదితర సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికి శాలువా వేసి పూలమాలతో ఘనంగా సత్కరించారు.

# మహిళలు తప్పనిసరిగా చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలి.

**సీనియర్ జడ్జి శైలజ.**

**అవగాహన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జడ్జి.**





నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:- నేటి సమాజంలో మహిళలు తప్పనిసరిగా చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి శైలజ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, 5వ అదనపు జడ్జి మురళీకృష్ణ ఆదేశాల మేరకు విధాన్ సే సమాధాన్ మహిళ న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ జడ్జి శైలజ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ తేజేశ్వరి , రిసోర్స్ పర్సన్ రమాదేవి, న్యాయవాది విజయ్, న్యాయవాది రమాదేవి లు మాట్లాడుతూ సమాజంలో మహిళలకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ప్రభుత్వం సూచించిన కాల్ సెంటర్ కు ఫిర్యాదు చేస్తే తక్షణమే మహిళలకు రక్షణ కల్పిస్తూ సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. మహిళలు వారి జీవన శైలి ప్రశాంతంగా ఎలాంటి సమస్యలు లేకుండా జీవించేందుకు తప్పనిసరిగా చట్టాలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి శ్రీనివాసశర్మ, న్యాయవాది సుబ్బయ్య , సూపర్వైజర్లు లక్ష్మీదేవి, సుశీల , ఏ ఎస్ ఐ రాంభూపాల్ రెడ్డి, పలువురు మహిళలు పాల్గొన్నారు.

# గొడవలకుఅల్లర్లకు దూరంగా ఉండండి..

**గడివేముల ఎస్సై సి సి నాగార్జున రెడ్డి....**

శ్రీ ప్రస్థానం: పాణ్యం ఇన్చార్జి :చెన్నయ్య : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని గడివేముల మండలం పెసరవాయి గ్రామంలో"శుక్రవారం" గడివేముల ఎస్సై సి సి నాగార్జున్ రెడ్డి,మాట్లాడుతూ..... అల్లర్లకుగొడవలకు దూరంగా ఉండాలి, కక్షతో సాధించేది ఏమీ లేదు,ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరుగుతుందని అన్నారు, గ్రామంలో అందరూఅన్నదమ్ముల కలిసిమెలిసి ఉండాలని సూచించారు,గ్రామంలో ఎవరైనా నాటు సారా బెల్ట్ షాపులు మట్కా పేకాట,గంజాయి, లాంటివి నిర్వహిస్తే,కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు,యూత్ అబ్బాయిలు వేషధారణ మార్చుకోవాలని అన్నారు, గ్రామంలో రౌడీ షీటర్ల కదలికలపై నిరంతరము పోలీసులన్నీగా ఉంటుందని,ప్రవర్తన మార్చుకోవాలిలేకపోతే కఠిన చర్యలు తప్పవుఅని హెచ్చరించారు, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు,ఈ కార్యక్రమంలో గడివేముల ఎస్సై సి సి నాగార్జున రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ నాగార్జునడు, యమ్.ప్రభాకర్,మధుసూదన్,పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు,



# దేవరగట్టు బన్ని ఉత్సవం ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, అక్టోబర్ 04: ఈ నెల 12 న జరుగబోయే దేవరగట్టు బన్ని ఉత్సవాన్ని ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని దేవాలయ కమిటీ సభ్యులకు సూచిస్తూ ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం తరఫు నుంచి చేయవలసిన ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో దేవరగట్టు బన్ని ఉత్సవ ఏర్పాట్ల పై అధికారులు, దేవస్థాన కమిటీ సభ్యులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెరణికి, నెరణికి తాండ,కొత్తపేట, దేవరగ ట్టు గ్రామాల ప్రజలు బన్ని ఉత్సవాన్ని ఎలాంటి సమస్యలు రాకుండా పండుగ లాగా జరుపుకో వాలని సూచించారు.. ఎవరూ గాయపడడం కానీ, ఇబ్బంది పడడంజరగకుండా సంతోషకంˇమైన వాతావరణంలో ఉత్సవం జరుపుకోవాలని కలెక్టర్ నాలుగు గ్రామాల తరఫు నుంచి హాజరైన సభ్యులకు సూచించారు..ఉత్సవ నిర్వహణకు ప్రభుత్వం తరఫు నుంచి వసతుల కల్పన తదితర అంశాలపై ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కమిటీ సభ్యుల కోరిక మేరకు సుమారు 2 లక్షల మంది ప్రజలకు త్రాగు నీరు అందించే విధంగా వాటర్ ప్యాకెట్ లను ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ సరఫరా లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. బన్నీ ఉత్సవ పర్యవేక్షణకు 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. అదే విధంగా దేవరగట్టు బన్ని ఉత్సవాల పై డివిజనల్ స్థాయిలో కూడా సమీక్ష చేయాలని ఆదోని సబ్ కలెక్టర్ కు సూచించారు. పారిశుద్ధ్యం, లైటింగ్ ఏర్పాట్లను చూసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. నెరణికి, దేవరగట్టు రోడ్ల కు సంబంధించి అవసరమైన చోట ప్యాచ్ వర్క్స్ చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. అరికెర నుండి దేవరగట్టు వరకు, నెరణికి నుండి దేవరగట్టు వరకు రోడ్లను చెక్ చేసి ఎస్టిమేట్ సిద్ధం చేయాలని పంచాయతీ రాజ్ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. శాంతి, భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. సత్వర వైద్యసేవలకై అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ కలిగిన 4 అంబులెన్సు లు, టెంపరరీగా 20 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడంతో పాటు తగినంత మంది డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బందిని నియమించాలని, మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఎంహెచ్వో ను ఆదేశించారు. రోజున అక్రమ మద్యం సరఫరా , మద్యం అమ్మకాలు జరగకుండా చూసుకోవాలని అబ్కారీ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖ అధికారులను ఆదేశించారు. . మైక్ సిస్టం, లైట్ అరేంజ్మెంట్ తదితర ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య మాట్లాడుతూ దేవరగట్టు బన్ని ఉత్సవాల్లో భాగంగా సంప్రదాయం పేరుతో కొట్టుకోకుండా, ప్రశాంత వాతావరణంలో ఉత్సవాన్ని జరుపుకొని ప్రజలకు ఆనందాన్ని కలిగించే విధంగా ఉండాలన్నారు.. గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా నాలుగు గ్రామాల ప్రజలతో సమావేశాలు నిర్వహించˇకుని అవగాహన కల్పించాలని కమిటీ సభ్యులకు జేసీ సూచించారు..ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ మాళా సహిత మల్లేశ్వర స్వామి దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు..సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ చిరంజీవి, పత్తికొండ డిఎస్పి వెంకట్రామయ్య, పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి, ఆయా శాఖల జిల్లా అధికారులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

# తప్పని విద్యుత్ భారం

తిరుపతి, అక్టోబరు 4, ఏపీలో విద్యుత్ ఛార్జీల పెంపుకు రంగం సిద్దం అవుతోంది. డిస్కంలు తాజాగా విద్యుత్ ఛార్జీల పెంపు పైన ఈఆర్సీకి ప్రతిపాదనలు చేసాయి. దాదాపు రూ 8,113 కోట్ల మేర ప్రజల పైన భారం పడనుంది. అయితే, ఈ ప్రతిపాదనల్లో ప్రధానంగా గృహ విద్యుత్ వినియోగదారులపైనే అత్యధిక భారం పడనుంది. ఈఆర్సీ బహిరంగ విచారణ తరువాత పెంపు పైన నిర్ణయం తీసుకోనున్నారు. కసరత్తు రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపు పైన కసరత్తు జరుగుతోంది. 2022-23 సంవత్సరంలోనే ఇంధన కొనుగోలు వ్యత్యాసాల సర్దుపోటు భారం రూ.8,113 కోట్లు రాష్ట్ర ప్రజలపై పడబోతోంది. ఇందులో గృహ విద్యుత్ వినియోగదారులపైనే అత్యధిక భారం పడనుంది. ఇది సగటున యూనిట్కు రూ.1.27 చొప్పున ఉంటుందని సాక్షాత్తూ డిస్కంలూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ)కి నివేదించాయి. ఈ మేరకు 2022 సెప్టెంబరు 29న ప్రతిపాదనలు సమర్పించాయి.సర్దుపోటు భారం రూ.8,113 కోట్లలో గృహ వినియోగదారులపై రూ.2191 కోట్లు, వాణిజ్య వినియోగదారులపై రూ.669 కోట్లు, వ్యవసాయంపై రూ.1,901 కోట్లు, పరిశ్రమలపై రూ.547 కోట్లు, ఇతరులపై రూ.55 కోట్లు ఉంటుందని ఇంధనశాఖ మంగళవారం అధికారికంగా వెల్లడించింది. ఈ నెల 18న ప్రజాభిప్రాయ సేకరణ జరిగాక.. సర్దుపోటుపై ఏపీఈఆర్సీ ఆదేశాలు జారీ చేస్తుందని డిస్కంలు చెబుతున్నాయి. 2022-23లో విద్యుత్ రంగం భారీ ఒడిదొడుకులు ఎదుర్కొన్నట్లు కమిషన్కు పంపిన ప్రతిపాదనల్లో ఆ సంస్థలు పేర్కొన్నాయి.

## గడివేముల నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరణ



శ్రీ ప్రస్థానం-గడివేముల :- అక్టోబర్ 5:- గడివేముల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా వాసుదేవ గుప్తా శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు బండి ఆత్మకూరు ఎంపీడీవో విధులు నిర్వహిస్తూ గడివేముల బదిలీ పై వచ్చారు.

## సంజామల మండలం నూతన ఎంపీడీవో ఐ సాల్మన్



శ్రీ ప్రస్థానం న్యూస్: అక్టోబర్ 4 సంజామల నూతన ఎంపీడీవో గా ఐ సాల్మన్ స్థానిక ఎంపీడీవో కార్యాలయం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డి కళ్యాణ్ దుర్గం లో విధులు నిర్వహిస్తున్న ఆయన సాధారణ బదిలీలు భాగంగా సంజామల ఎంపీడీవో గా బదిలీ అయినట్లు పేర్కొన్నారు. మండల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తారని సాల్మన్ స్పష్టం చేశారు. పరిపాలనాధికారి విజయ్ కుమార్ రెడ్డి , కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ సర్పంచ్ కోడుమూరు పెద్ద అన్నయ్య కన్నుమూత



శ్రీ ప్రస్థానం న్యూస్: అక్టోబర్ 4:-సంజామల టిడిపి సీనియర్ నేత మాజీ సర్పంచ్ కోడూరు పెద్ద పుల్లయ్య మృతి చెందారు. గత రాత్రి గుండెపోటుకు గురైన కుటుంబ సభ్యులు నంద్యాలకు తరలిస్తున్న మార్గమధ్యలో దురదృష్ట శాఖ కోలుకోలేక తుది విశ్వాసవిరిచారు. సంజామల మండలంలోని ప్రజలు టిడిపి నాయకులు విషాద ఛాయలు ఆలుముకున్నాయి.అతని మృతిపై మండలంలోని టిడిపి నాయకులు సంతాపం తెలియపరిచారు.

## ఈ.ఓ.పీ.ఆర్.డి. గా ఎం.సులోచన, బాధ్యతలు స్వీకరణ..



దొర్నిపాడు, అక్టోబర్: 04, శ్రీ ప్రస్థానం న్యూస్:- దొర్ని పాడు మండల విస్తరణాధికారిగా (ఈ ఓ పీ ఆర్ డి) సులోచన శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. ఈమె పాణ్యం మండలం మండలంలో పంచాయితీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పై ఇక్కడకు వచ్చారు.. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శులు నాగర్జున, ఓబులేసు,మధు శేఖర్, బ్రహ్మం,లు ఈ ఓ పీ ఆర్ డి,నీ కలిసి పుష్ప గుచ్చం అందజేసే శుభాకంక్షలు తెలిపారు..

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757




# శ్రీ ప్రస్థానం
తెలుగు దినపత్రిక
మన దేశం..మన హక్కు






కర్నూలు | సంపుటి: 04 | సంచిక: 145 | శుక్రవారం | తేదీ 05.10.2024 | పేజీలు :06 | వెల :2.00



## సీట్ల పంపకాలను త్వరగా తేల్చండి నాన్చొద్దు

త్వరలో రగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై అధికార, విపక్షకూటమి దృష్టి పెట్టాయి. ఇప్పటికే సీట్ల పంపకాలపై పలు దపాలు చర్చలు జరిపినా కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో ఎన్సీపీ అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. మహా వికాస్ అఘాడి కూటమి (ఎంవిఎ)లో సీట్ల సర్దుబాటును వీలైనంత తొందరగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. కూటమిలో ప్రస్తుత సీట్ల కేటాయింపు చర్చలలో తన ప్రమేయం లేదని స్పష్టం చేశారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీట్ల పంపకాల చర్చల్లో తాను పాల్గొనడం లేదని తెలిపారు. కాబట్టి ఈ విషయాలపై తాను మాట్లాడటం సరికాదు' అని పేర్కొన్నారు. ఈనెల 7, 8, 9 తేదీల్లో సీట్ల పంపకాలపై జరగనున్న సమావేశాల నేపథ్యంలో పవార్ తన పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఈసారి తమ కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ కూటమి కుయుక్తులు జనం తెలుసుకున్నారని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా సీట్ల పంపాలను కొలిక్కి తీసుకురావాలని తమ కూటమి నేతలను ఆయన కోరారు. ప్రజల మనస్సులోని భావాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని ఉ



## నాంపల్లి కోర్టులో నాగార్జున పరువు నష్టం దావా

అక్కినేని నాగార్జున సురేఖ పై రూ.100 కోట్లకు నాంపల్లి కోర్టులో పరువు నష్టం దావా వేశారు. అందులో సురేఖ మాట్లాడిన మాటలను అక్షరం పొల్లుపోకుండా చేర్చారు. కొంతకాలంగా నాగార్జున కుటుంబం వివాదాలకు నిలయంగా నిలుస్తోంది. ఆయన ఎంతో ఇష్టంగా కట్టించుకున్న ఎన్ కన్వెన్షన్ ను కూల్చేశారు. ఇప్పుడు సురేఖ మాట్లాడిన మాటలతో పరువుకు భంగం వాటిల్లింది. రాజకీయాలకు దూరంగా ఉంటూ వ్యాపారాలపైనే ఎక్కువగా దృష్టిసారిస్తారు. అయితే ప్రస్తుత పరిస్థితులను అంచనా వేస్తే తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నాగార్జునను లక్ష్యంగా ఎంచుకున్నట్లు కనపడుతోంది. గతంలో నాగార్జున బీఆర్ఎస్ పార్టీతో ఎంతో సన్నిహితంగా మెలిగారు.



## ఇజ్రాయిల్‌పై ఇరాన్ దాడి మూడవ ప్రపంచ యుద్ధానికి సంకేతమా

లెబనాన్‌లో హిజ్బుల్లా నేత నస్రల్లా హత్యకు ఇజ్రాయెల్ పై ఇరాన్ ఇప్పుడు తీవ్ర ప్రతీకార దాడికి దిగింది. ఇజ్రాయెల్‌పై 200కు పైగా క్షిపణుల వర్షం కురిపించి ఇరాన్ చేసిన దాడి యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. లెబనాన్‌లోని హిజ్బుల్లా మిలిటెంట్ గ్రూపుపై దాడి దాని నాయకుడు నస్రల్లాను ఇజ్రాయిల్ హతమార్చింది. పాలస్తీనాలో హమాస్ ఉద్యమం విధ్వంసం, హిజ్బుల్లాపై నిరంతర దాడి, హిజ్బుల్లా నాయకుడు నస్రల్లా హత్యతో మొదలైనప్పటికీ ఇరాన్ మౌనం పాటించింది. "రేవంత్ టీంలోకి కొత్త మంత్రులు – శాఖల మార్పు, ముహూర్తం ఫిక్స్..!!" హమాస్, హిజ్బుల్లా రెండూ ఇరాన్ సృష్టించిన సాయుధ సవ–ూహాలు . పాలస్తీన లెబనాన్ రక్తపాతం తర్వాత కూడా ఇరాన్ గొప్ప శాంతిని కొనసాగించింది. ఇరాన్ ప్రభుత్వం లేదా ఇరాన్ రివల్యూషనరీ ఆర్మీ ఎటువంటి హెచ్చరికలు చేయలేదు. %దీఙా% అనుబంధ సంస్థ



## తిరుమలలో శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో తొలిరోజైన శుక్రవారం రాత్రి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవేంకటేశ్వరస్వామి వారికి వెండి పళ్లెంలో పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీ బేడి ఆంజనేయస్వామివారి ఆలయం వద్దకు చేరుకుని అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. %ఝణ%: తిరుమలలో ధ్వజారోహణంతో సాలకట్ల బ్రహ్మోత్సవాలు ప్రారంభం అక్కడినుంచి సీఎం చంద్రబాబు నాయుడు మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. టీటీడీ ఈవో శ్యామలరావు, టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి సీఎం చంద్రబాబు నాయుడు దంపతులకు స్వాగతం పలికారు. ఆ తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ సవే–ంతంగా శ్రీవారి ఆలయంలోని ధ్వజస్తంభానికి నమస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు వకుళామాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహస్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదమంత్రోచ్ఛారణతో వేద పండితులు సీఎం చంద్రబాబు నాయుడు దంపతులను ఆశీర్వదించారు. టీటీడీ ఈఓ శ్యామలరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. %ఝణ%: శ్రీవారి బ్రహ్మోత్సవాలు, తిరుమలలో ప్రత్యేకతలు, టోల్ ఫ్రీ ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటన సందర్భంగా తిరుమలలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రయాణిస్తున్న సమయంలో తిరుపతిలోని అలిపిరి దగ్గర కూడా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## అమరావతిలో సివిల్ సర్వీసెస్ కేంద్రం ఏర్పాటు


సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం అమరావతిలో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత వెల్లడించారు. స్థలం కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరామన్నారు. బీసీ వసతిగృహాలు, గురుకులాల్లో విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రగతి నివేదికలు పొందుపరిచేందుకు ప్రత్యేకంగా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందించిన వైద్య సేవలు, వాడిన మందుల వివరాలు కూడా వాటిలో నమోదు చేస్తే.. వారు అనారోగ్యానికి గురైనప్పుడు సకాలంలో మెరుగైన వైద్యం అందించేందుకు వీలుంటుందన్నారు. వార్డెన్లు రాత్రి సమయాల్లో తప్పనిసరిగా వసతిగృహాల్లోనే ఉండాలని ఆదేశించారు. తాగునీటి ట్యాంకర్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి స్వచ్ఛమైన నీరు విద్యార్థులకు అందించాలని సూచించారు. వసతిగృహాలను శుభ్రం చేసేందుకు కేంద్ర ప్రభుత్వ పథకమైన 'నమస్తే' నిధులను వినియోగించుకోవాలన్నారు. బీసీ సంక్షేమశాఖలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై విజయవాడలో గురువారం నిర్వహించిన కార్యగోష్ఠిలో ఆమె మాట్లాడారు. 'బీసీల అభివృద్ధే చంద్రబాబు లక్ష్యం. బీసీ–ఏలోని 40 సంచార జాతుల జీవన ప్రమాణాలు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో 'సీడ్' పథకాన్ని అమలు చేయనున్నాం. బీసీ వసతిగృహాలు, గురుకులాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తాం. తొలి విడతగా 100 వసతిగృహాల్లో డిజిటల్ రిసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేస్తాం. కులవృత్తులపై ఆధారపడిన వారిని గుర్తించి,



నైపుణ్యం పెరిగేలా శిక్షణ ఇచ్చి ఆదరణ, ఇతర రాయితీ రుణాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులను ఎంపిక చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల కావడానికి ముందు నుంచే బీసీ స్టడీ సర్కిళ్లలో నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇస్తాం' అని తెలిపారు.

## మియాపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని హత్య.. స్నేహితుడే హంతకుడు

మియాపూర్‌లో దారుణ హత్యకు గురైన సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని హత్యకేసును పోలీసులు ఛేదించారు. స్పందనను హత్య చేసింది ఆమె స్నేహితుడేనని పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో శుక్రవారం నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నాలుగు రోజుల క్రితం మియాపూర్‌లో ఓ వివాహితను పదునైన ఆయుధంతో ఆమె ఇంట్లోనే హత్య చేసిన ఘటన సంచలనం సృష్టించింది. దీప్తిశ్రీనగర్ సీబీఆర్ ఎస్టేట్ 3ఏ బ్లాక్‌లో ఉండే ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయురాలు నమ్రత కుమార్తె బండి స్పందన (29) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఇంటర్ చదువుతున్న సమయంలోనే అదే కాలనీకి చెందిన వినయ్‌కుమార్‌ను ప్రేమించింది. 2022 ఆగస్టులో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. భర్త ఓ ప్రైవేట్ కంపెనీలో అకౌంటెంట్. 2023లో భర్త తనను వేధిస్తున్నాడంటూ మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అతనిపై కేసు నమోదైంది. విడాకుల కేసు కోర్టులో ఉంది. ఈ క్రమంలో తల్లి వద్దే ఉంటోంది. సోమవారం తల్లి తాను పనిచేస్తున్న పాఠశాలలో విధులకు వెళ్లగా స్పందన ఇంట్లో ఉంది. సాయంత్రం పాఠశాల నుంచి తిరిగి వచ్చిన తల్లి కాలింగ్ బెల్ నొక్కినా, కుమార్తె సెల్‌ఫోన్‌కు కాల్ చేసినా స్పందించకపోవడంతో స్థానికుల సాయంతో తలుపు బద్దలు కొట్టి చూడగా అప్పటికే హత్యకు గురై ఉంది. పదునైన ఆయుధంతో విచక్షణారహితంగా పొడిచినట్లు కనిపిస్తున్నా.. అక్కడ ఎటువంటి ఆయుధం లభించలేదు. సీసీ ఫుటేజీ, సెల్‌టవర్ లోకేషన్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. స్పందనను హత్య చేసింది మనోజ్ అలియాస్ బాలుగా గుర్తించారు. మృతురాలు స్పందన, మనోజ్ ఇద్దరూ ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. ఎప్పటి నుంచో క్లాస్‌మేట్ కావడంతో మనోజ్ ఆమెపై ఇష్టం పెంచుకున్నాడు. మధ్యలో ఆమెకు పెళ్లి జరగడంతో మనస్థాపానికి గురయ్యాడు. భర్తతో వివాదాలు రావడంతో స్పందన ఓ ఇల్లు అద్దెకు తీసుకుని తల్లితో కలిసి ఉంటోంది. మనోజ్ ప్రేమ మళ్లీ చిగురించింది. తనను ప్రేమించాలంటూ ఆమెపై ఒత్తిడి చేశాడు. స్పందన తన ప్రేమను తిరస్కరించడం, సాటి ఉద్యోగులతో స్నేహంగా ఉండటాన్ని చూసి తట్టుకోలేకపోయాడు. పలు మార్లు ఇద్దరి మధ్య గొడవ జరిగింది. పగ పెంచుకున్న మనోజ్ .. ఆమె నివసిస్తున్న సీబీఆర్ ఎస్టేట్‌లోని అపార్ట్‌మెంట్‌లోకి చొరబడి తీవ్రంగా దాడి చేశాడు. బండరాయితో మోదీ, స్క్రూడ్రైవర్‌తో విచక్షణారహితంగా పొడిచాడు. దీంతో స్పందన అక్కడికక్కడే మృతి చెందింది. మనోజ్‌పై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు మియాపూర్ పోలీసులు తెలిపారు.




# శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో....?

సంగారెడ్డి-శ్రీ ప్రస్థానం ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో. జరాజన్మ వినాశాయ దేహశుద్ధికారాయ చ దిగంబర దయామూర్తే దత్తాత్రేయ నమోస్తుతే. తన అనంత శక్తితో అపారమైన కృపా వర్షాన్ని కురిపించిన సద్గురు మూర్తి దత్తాత్రేయుడు విష్ణు అంశగా జన్మించి సనాతన ధర్మంలో అవధూత సాంప్రదాయాలకి బాటలు పరిచాడు దత్తుడిగా శ్రీపాద వల్లభుడిగా నరసింహ సరస్వతిగా ఏ అవతారం ధరించిన లోకోపాకారమే పరమావధి దత్తా అనే నామమే మహిమాన్వితమైన మహామంత్రంగా శాస్త్రాలలో చెప్పబడింది. ఇది గురుస్వరూపం నేడు మంగళవారం మార్గశిర పౌర్ణమి దత్తాత్రేయ జయంతి పురస్కరించుకొని దత్త జయంతి సందర్భంగా స్వామి వారికి వైభవంగా అభిషేకం దత్త యజ్ఞం డోలారోహణము సత్యనారాయణ స్వామి వ్రతం పూజ కార్యక్రమం నిర్వహించారు అనంతరం తీర్థ ప్రసాదాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వీకరించారు అనంతరం శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయము పునర్ నిర్మాణం ఆలయ కమిటీ భక్తుల నిర్ణయం మేరకు భక్తుల సహాయార్థం చెందా బుక్కులు ముద్రించడం జరిగింది భక్తులు తమరికి తోచినంత విరాళములు ఇవ్వదలచిన వారు ఇచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని అన్నారు మిగతా వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9908278305

# తామర గింజలు - పోషకాల ఖార్ఖానా

తామర గింజలు.. 'మఖానా'గా పిలుచుకునే ఈ గింజల్లో బోలెడన్ని పోషకాలు నిండి ఉంటాయి. ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభించే ఈ గింజలు ఆరోగ్యానికెంతో మేలని నిపుణులు చెబుతున్నారు. అయితే వీటిని కొందరు పచ్చిగానే తీసుకుంటే.. మరికొందరు వేయించుకొని, ఉడకబెట్టుకొని, కూరల్లో, స్వీట్లలో భాగం చేసుకుంటారు. ఎలా తీసుకున్నా.. తామర గింజలతో ఆరోగ్యానికి చేకూరే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం రండి..

## బరువు తగ్గిస్తాయి!

క్యాలరీలు మోతాదుకు మించి తీసుకోవడం వల్ల బరువు పెరుగుతాం. అయితే మఖానాతో ఆ సమస్య లేదంటున్నారు నిపుణులు. ఎందుకంటే దీనిలో క్యాలరీల శాతం తక్కువ! వీటిలో ఉండే ప్రొటీన్, ఫైబర్.. ఎక్కువసేపు ఆకలి వేయకుండా చేస్తాయి. ఫలితంగా ఆహారపు కోరికల్ని అదుపులో పెట్టుకోవచ్చు.. అధిక బరువునూ తగ్గించుకోవచ్చు

## ఆ సమస్యలు రాకుండా..!

? తామర గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి వివిధ ఆరోగ్య సమస్యలు రాకుండా అడ్డుకుంటాయి.

? గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఈ గింజలు రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రిస్తాయి.

? వీటిలోని క్యాల్షియం, మెగ్నీషియం.. ఎముకలు, దంతాల్ని దృఢంగా మారుస్తాయి. ఐరన్ రక్తహీనత సమస్య రాకుండా కాపాడుతుంది.

? మఖానాలో సోడియం తక్కువ.. పొటాషియం, మెగ్నీషియం.. వంటి ఖనిజాలు ఎక్కువ మోతాదులో ఉంటాయి. వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.

? మఖానాలోని ఫైబర్ మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

? కేవలం ఆరోగ్యాన్నే కాదు.. మఖానాతో చర్మ సౌందర్యాన్ని కూడా మెరుగుపరచుకోవచ్చు. వీటిని క్రమంగా తీసుకోవడం వల్ల ముఖంపై మొటిమలు, ముడతలు రాకుండా ఉంటాయి.

అయితే అలర్జీ, గ్యాస్ట్రిక్ సమస్యలు, కడుపుబ్బరంతో బాధపడే వారు వీటిని దూరం పెట్టడమే మేలట!



# శ్రీ కృష్ణదేవరాయుల కల

500 సంవత్సరాల క్రితం విజయనగరమనే సామ్రాజ్యాన్ని శ్రీ కృష్ణదేవరాయులు పరిపాలించేవారు. ఆయిన ఒక రోజు నిద్రలొ ఒక కల కన్నారు. ఆ కలలో ఆయినకొక అందమైన భవనము కనిపించింది. ఆ భవనం ఆకశంలో తేలుతూ, లక్ష దీపాలతో చాలా అద్భుతంగా వుంది. తలుచుకుంటే చాలు, మాయమైపోయే ఆ భవనాన్ని కలలో చూసిన రాయలు ఆ కలను మరువలేకపోయారు. మరుసటి రోజు సభలో ఆయిన ఆ కలను వివరించి దాన్ని నిజం చేయాలన్న ఆయిన గట్టి నిర్ణయాన్ని అందరికీ తెలిపేరు. అది విన్న వారంత అలాంటి భవనమును ఎలా కట్టగలము అసలు గాలిలో తేలే భవనాన్ని కట్టడం అసాధ్యము కదా అని నచ్చచెప్పడానికి ప్రయత్నించారు. రాయులు కోపగించుకుని "అదంతా నాకు అనవసరం. మీరేంచేస్తారో నాకు తెలీదు కాని నా కల నిజమవ్వాలి. అలాంటి భవనాన్ని కట్టిన వారికి నేను లక్ష వరహాల బహుమానము ఇస్తాను లేదా మీరందరు నాకు కనిపించకండి" అని ఆపించారు. విన్నవారంత నిర్ఘాంతపోయారు. ఎన్ని రోజులు గడిచినా రాయులు ఆ కలను మరువలేదు.ఒక రోజు సభకొక వృద్ధుడు వచ్చాడు. నెరిసిపోయిన గెడ్డం, జుత్తు, మీసాలతో పాపం అతి కష్టం



మీద కర్ర తో నడుస్తున్నాడు. నాకు అన్యాయం జరిగింది, న్యాయం చేయండి అని రాయులవారి ని ప్రార్థించాడు. "నీకేమన్యాయం జరిగిందో నిర్భయంగా చెప్పు, నేను న్యాయం చేస్తాను" అని రాయులు హామి ఇచ్చారు."నా దెగ్గిర నూరు నాణ్యాలున్నాయి స్వామి, అవి ఒకరు దొంగలించుకుపోయారు. నాకు వారెవరో తెలుసు, నా నాణ్యాలు అడిగి ఇప్పించండి" అని ఆ వృద్ధుడు విన్నపించాడు.శ్రద్ధగా విన్న రాయులు ఈ దొంగతనం




యెవరు చేసారు, యెక్కడ చెసారు అని ప్రశ్నించారు.వృద్ధుడు తడపడడం చూసి "నీకేమి భయం లేదు, చెప్పు" అని రాయులు ప్రోత్సహించారు."నా నూరు నాణ్యాలు దొంగలించింది మీరే స్వామి" అన్నాడు వృద్ధుడు. "నిన్న రాత్రి నా కలలో వచ్చి మీరే అవి దోచారు." రాయులకు చాలా కోపం వచ్చింది. "యేమిటీ వెటకారం! కలలో జరిగినది నిజమనుకుంటే ఎలా?" అని కోపంగా అడిగారు. ఈ మాట విన్న వృద్ధుడు తన గెడ్డం, మీసం తీసేసి, కర్రను పక్కకు పడేసి, పగటి వేశాన్ని విప్పేసాడు. చూస్తే అతను తెనాలి రామకృష్ణ. "క్షమించండి స్వామి...మీ కలను నిజం చేయడం ఎంత కష్టమో నిరూపించడానికే ఇలా చేసాను" అన్నాడు తెనాలి. రాయులకు చాలా నవ్వొచ్చింది. ఇంత చక్కగా ఆయినకు అర్ధమయ్యేలా చెప్పిన తెనాలి రామకృష్ణను ఆయిన చాలా అభినందించారు.

**నీతి: ఆజ్ఞాపించే ముందు ఆలోచించాలి లేకపోతే మనమే అబాసుపాలవుతాము.**





## మహనీయుల మాట.




# అబ్బో ఈ ఎద్దు గర్వం..చివరకు.?

ఒక ఊరి లో ప్రతి సంవత్సరం దేవుడిని ఊరేగింపు తీసుకెళ్లే సాంప్రదాయం ఉండేది. ప్రతి సంవత్సరం ఊళ్ళో వారంతా పండగ చేసుకుని, పూజలు చేసి, ఊరేగింపు కోసం అన్ని వీధులు శుభ్రం చేసి, ముగ్గులతో, తోరణాలతో, పువ్వులతో, చాలా అందంగా అలంకరించేవారు.ఊరేగింపుకు ఒక ఎద్దు బండి కట్టేవారు. ఆ బండిని కడిగి, పసుపు రాసి, బొట్లు పెట్టి, పూలు కట్టి దాన్ని కూడా అందంగా అలంకరించేవారు.మరి ఆ బండిని తోలే ఎద్దు సంగతి చెప్పాలా..? ఊళ్ళో అన్నిటికన్నా ఆరోగ్య వంతంగా, బలంగా ఉన్న ఎద్దును ఎంచుకునేవారు. ఆ ఎద్దు చర్మం నిగనిగలాడేలా దానికి స్నానం చేయించి, బొట్లు పెట్టి, గంటలు కట్టి పట్టు వస్త్రాలు వేసేవారు. ఆహా..! చాలా చూడ ముచ్చటగా తయారు చేసేవారు. ప్రతి సంవత్సరంలా ఈ సంవత్సరం కూడా ఊరేగింపుకు ఊరు తయారయ్యింది. రాముడు అనే ఒక ఎద్దును ఎంచుకున్నారు. బాగా తయారు చేసి, బండి కట్టారు. గుడి ముందర నుంచోపెట్టి, దేవుడి విగ్రహాన్ని బండిలో పెట్టి, హారతి ఇచ్చి ఊరేగింపు మొదలెట్టారు. ఆ రోజంతా రాముడు ఎక్కడికెళ్తే అక్కడ మనుషులు వంగి, నమస్కారాలు పెట్టారు. వెర్రి రాముడు ఇదంతా తనకి చేస్తున్న సత్కారం అనుకుని భ్రమ పడ్డాడు. రోజంతా చాలా గర్వంగా, పొగరుగా, కొమ్ములు పైకి పెట్టి, ఛాతీ బయిటికి పెట్టి నడిచాడు. తనలో తానె మురిసిపోయి, పొంగిపోయాడనుకోండి..! ఇక సాయంత్రంతో మళ్ళీ ఊరేగింపు గుడికి చేరింది. ఎదురు సన్నాహంతో, బాజా బజంత్రీలతో, గ్రామ ప్రజలు తమ దేవుడి



విగ్రహాన్ని బండిలోంచి దింపి లోపలి తీలుకుని వెళ్లారు.విగ్రహం బండిలోంచి దిగంగానే ఇంకేముంది..? అందరు రాముడిని మర్చిపోయారు. ఎవరి పనుల్లో వాళ్ళు పడిపోయారు. రాముడిపాయి వేసిన పట్టు వస్త్రాలు తీసేసి మళ్ళీ రాముడిని ఎడ్ల పాక లో తీసుకుని వెళ్లి అక్కడ వదిలే శారు. ఎవ్వరు దండాలు పెట్టలేదు. అప్పుడు రాముడికి అర్ధమయ్యింది. మనుషులు గౌరవం ఇచ్చేది మనకి కాదు, మనం చేసే పనులకని.

**నీతి : మనం చేసే పనుల వల్ల మనకు గుర్తింపు, మర్యాదలు ఉంటాయి.,వస్త్ర అలంకరణ వల్ల ఏవీ రావు.**